@vaartanews @mvnewstv
మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
విజయవాడ
బుధవారం 9 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్కు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

## ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి
# బిగ్షాక్



- టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు
- వైఎస్సార్సీపీకి బొత్స మేనల్లుడు చిన్న శ్రీను రాజీనామా
- రాజీనామా లేఖను జగన్కు పంపిన చిన్న శ్రీను
- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను

**అమరావతి**

స్థానిక ఎన్నికల ముందు ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి బిగ్ షాక్ తగిలింది. మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్?మోహన్ రెడ్డికి పంపారు. విజయనగరం జడ్పీ ఛైర్మన్, భీమిలి పార్టీ ఇంఛార్జ్?గానూ చిన్న శ్రీను పనిచేస్తున్నారు. వైఎస్సార్సీపీ సభ్యత్వంతో పాటు విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి, భీమిలి ఇంఛార్జ్? పదవికీ స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించారు. అనంతరం చిన్న శ్రీను టీడీపీ చేరారు. పార్టీ అధినేత, - మిగతా3లో



## నా వడోదరా
# అద్భుతం

- ప్రధాని మోదీ భావోద్వేగం
- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- అలకపాన్పు ఎక్కిన మేనమామకు ఇప్పుడు పని దొరికింది
- విపక్షాలపై మోదీ సెటైర్లు
- వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా ప్రాజెక్టులకు శ్రీకారం
- 2,800 కి.మీ. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తి
- 250కుపైగా ట్రక్కుల సరుకును ఒకే రైలులో తరలించిన ఘనత
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

## అభివృద్ధితో ఓటు బ్యాంక్ను
# పెంచుకుందాం

- మంగళగిరిలో రెండవ రోజు టీడీపీ నాయకత్వ సదస్సు
- అభివృద్ధి ద్వారానే ఓటు బ్యాంకు పెంచుకోవాలని చంద్రబాబు పిలుపు
- రాబోయే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులన్న సీఎం
- ఎల్నినో దెబ్బకు రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తోంది
- అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలి
- గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్తో ఆధార సహితంగా తిప్పికొట్టాలి



**అమరావతి**


అభివృద్ధి ద్వారా ఓటు బ్యాంక్ను పెంచుకుందామని, ఓటేయని వారినీ మెప్పిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్తో ఆధార సహితంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో నాయకత్వ సదస్సులో రెండోరోజు సుస్థిరాభివృద్ధిపై చర్చించారు. రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గాల అభివృద్ధిని అనుసంధానం చేసి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచాలని నేతలకు చంద్రబాబు సూచించారు. వచ్చే మూడేళ్లలో రూ.35,000ల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. - మిగతా3లో

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..



- లక్నో టాప్, హైదరాబాద్ 19, విశాఖ 21
- స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో లక్నోకు అగ్రస్థానం
- 10 లక్షల జనాభా నగరాల కేటగిరీలో ఢిల్లీకి 21వ ర్యాంక్
- విశాఖతో కలిసి 21వ ర్యాంక్ పంచుకున్న దేశ రాజధాని నగరం
- గాలి నాణ్యతతో కాకుండా కాలుష్య నియంత్రణ చర్యల ఆధారంగా ఈ ర్యాంకులు
- హైదరాబాద్కు 19వ స్థానం, ముంబైకి 28వ ర్యాంక్

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ



- ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ, ఆర్థిక సహకారంపై చర్చ!
- సెప్టెంబర్ 11న భేటీ కానున్న మోదీ, పుతిన్
- అజెండాలో ఎస్యూ–57 విమానాల డీల్
- వెల్లడించిన క్రెమ్లిన్ అధికార ప్రతినిధి



## వచ్చే ఏడాదే
## బుల్లెట్ రైలు పరుగులు

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- వచ్చే ఏడాది మే, జూన్లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్
- సూరత్–వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

## 13 రంగాలతో ఇండస్ట్రియల్
# కారిడార్లు



- అమరావతి అభివృద్ధికి సీఆర్డీఏ కీలక అడుగులు
- ఆ ప్రాంతాల్లో డెవలప్మెంట్ కారిడార్లు
- బాహ్య, అంతర వలయ రహదారుల మధ్య అభివృద్ధి ప్రణాళికలు
- తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో వేగవంతమైన భూసమీకరణ
- ఐఆర్ఆర్కు 26 రాజధాని గ్రిడ్ రోడ్ల అనుసంధానం

**అమరావతి**

ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా సీఆర్డీఏ కీలక అడుగులు వేస్తోంది. బాహ్య వలయ రహదారి, అంతర వలయ రహదారి, రైల్వే లైన్ మధ్య ఉన్న ప్రాంతాన్ని 'అభివృద్ధి కారిడార్లు'గా తీర్చిదిద్దేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తోంది. ఐఆర్ఆర్, రైల్వే లైన్ లోపల ఉన్న రాజధాని సరిహద్దు ప్రాంతం వరకు భూసమీకరణ ద్వారా భూములను సేకరిస్తోంది. ఐఆర్ఆర్కు రాజధాని గ్రిడ్ రోడ్లను అనుసంధానించడం ద్వారా రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయనుంది. సీఆర్డీఏ రెండో విడతలో భాగంగా భూసమీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. - మిగతా3లో

## అరాచకాలను అరికట్టేందుకు అమిత్
## షా శాఖ ఏం చేస్తోంది?

- ఢిల్లీలో మణిపురి సంగీతకారుడి కొట్టిచంపిన ఘటనపై రాహుల్గాంధీ స్పందన
- ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీలో భద్రత ఉందా అంటూ ప్రశ్న
- కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసుల తీరుపై విమర్శలు



# అమరావతికి
# పెట్టుబడుల వెల్లువ

- క్వాంటమ్ నుంచి సౌర విద్యుత్ వరకు – అమరావతికి భారీ పెట్టుబడుల వెల్లువ
- అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి తరలివస్తున్న కంపెనీలు
- సృష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2,700 కోట్ల పెట్టుబడి



**అమరావతి**

అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు తరలివస్తున్నాయి. సృష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ. 2,700 కోట్ల పెట్టుబడితో అమరావతి క్వాంటమ్ వ్యాలీలో క్వాంటమ్ కంప్యూటింగ్ హార్డ్వేర్ కోసం ఒక డీప్–టెక్ పరిశోధన, అభివృద్ధి, అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఒక ప్రతిపాదనను సమర్పించింది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆ కంపెనీ పేర్కొంది. దీంతో పాటు విద్యుత్, ఐటీ, క్వాంటమ్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ద్వారా అందిన రూ.22,351.15 కోట్ల పెట్టుబడుల - మిగతా3లో

## సెప్టెంబర్లోనూ వర్షాల లోటే

- సెప్టెంబర్లో దక్షిణ ద్వీపకల్పంలో వర్షాల పరిస్థితి బలహీనంగానే ఉండే అవకాశం
- ఏపీలో 45 శాతం, కేరళలో 24 శాతం వర్షపాతం లోటు
- తెలంగాణలో 8 నుంచి 10 వరకు అక్కడక్కడా వర్షాలు



# నా వడోదరా అద్భుతం

అభివృద్ధి పనులను ప్రశ్నించే వారిపై ప్రధాని నరేంద్ర మోదీ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ వల్ల ట్రక్కు డ్రైవర్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించే నారాజ్ ఫూఫా (అలకపాన్పు ఎక్కిన మేనమామ) ఒకరు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ నారాజ్ ఫూఫాకు కూడా పని దొరికిందంటూ చురకలు అంటించారు. గుజరాత్‌లోని వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మోదీ, 2047 నాటికి భారత్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



### 'నారాజ్ ఫూఫాకు పని దొరికింది

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ఈ కారిడార్ వల్ల ట్రక్కుల అవసరం తగ్గితే ట్రక్కు డ్రైవర్ల పరిస్థితి ఏంటని కొందరు ప్రశ్నిస్తారని అన్నారు. అలాంటి వారిని నారాజ్ ఫూఫాగా అభివర్ణించారు. 'ట్రక్ డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ట్రక్కులు ఎక్కడికి వెళ్తాయి? ట్రక్కులు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఏంటి?' అంటూ వారు ప్రశ్నిస్తారని మోదీ అన్నారు. ఇప్పుడు ఆ నారాజ్ ఫూఫాకు కూడా పని దొరికిందని చమత్కరించారు. ఎవరి పేరును ప్రస్తావించకుండానే ఈ వ్యాఖ్యలు చేశారు.

### 250 ట్రక్కుల సరుకు ఒకే రైలులో!

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ సామర్థ్యాన్ని వివరించేందుకు మోదీ ఓ ఉదాహరణ చెప్పారు. ఇటీవల ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ నుంచి వడోదరకు డబుల్‌స్టాక్ కంటైనర్ రైలు నడిచిందని తెలిపారు. ఒకే రైలులో రెండు వరుసల్లో కంటైనర్లను తరలించినట్లు చెప్పారు. ఈ ఒక్క రైలు ప్రయాణంలో తరలించిన సరుకు 250కుపైగా ట్రక్కులు మోసే సామర్థ్యానికి సమానమని వివరించారు. ఇలాంటి రైళ్లతో సరుకు రవాణా వేగంగా జరగడంతో పాటు ఇంధనం, సమయం, రవాణా ఖర్చులు కూడా ఆదా అవుతాయని చెప్పారు.

### 2,800 కి.మీ. ఫ్రైట్ కారిడార్ పూర్తి

దేశంలో సరుకు రవాణా వ్యవస్థలో కీలక మార్పునకు కారణమవుతున్న డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పనులు పూర్తయ్యాయని ప్రధాని ప్రకటించారు. తూర్పు, పశ్చిమ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కలిపి మొత్తం 2,800 కిలోమీటర్ల పొడవు ఉన్నాయని తెలిపారు. దేశ వాణిజ్యం, సరుకు రవాణాకు ఈ కారిడార్లు వెన్నెముకగా మారుతున్నాయని మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌కు ఇవి లైఫ్‌లైన్‌లా పనిచేస్తున్నాయని చెప్పారు. గతంలో ప్రయాణికుల రైళ్లు, సరుకు రైళ్లు ఒకే ట్రాక్‌పై నడిచేవని, దీంతో ప్రయాణికుల రైళ్ల వేగంతో పాటు సరుకు రవాణా కూడా నెమ్మదించేదని తెలిపారు. ప్రత్యేకంగా సరుకు రైళ్ల కోసం ఏర్పాటు చేసిన కారిడార్ అందుబాటులోకి రావడంతో ఈ సమస్య పరిష్కారమైందన్నారు.

### 100 కి.మీ. ప్రయాణం- సగం సమయంలోనే!

ఫ్రైట్ కారిడార్ వల్ల సరుకు రవాణా వేగం గణనీయంగా పెరిగిందని మోదీ చెప్పారు. గతంలో సరుకు రైలు 100 కిలోమీటర్లు ప్రయాణించడానికి సుమారు 6.5 గంటలు పట్టేదని, ఇప్పుడు అదే దూరాన్ని సగం కంటే తక్కువ సమయంలో చేరుకుంటోందన్నారు. ట్రక్కులో సాధారణంగా 30 గంటలు పట్టే సరుకు రవాణా, ఫ్రైట్ కారిడార్ ద్వారా 10 నుంచి 12 గంటల్లో పూర్తవుతోందని వివరించారు. దీనివల్ల ఇంధన వినియోగం తగ్గుతుందని, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని, సమయం కూడా మిగులుతుందని చెప్పారు. పర్యావరణానికి కూడా ఇది మేలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం తూర్పు, పశ్చిమ ఫ్రైట్ కారిడార్లపై రోజుకు 430కుపైగా సరుకు రైళ్లు నడుస్తున్నాయని మోదీ తెలిపారు.

### 2014కు ముందు ఫైళ్లు తిరిగాయ్!

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ప్రాజెక్టుపై గత ప్రభుత్వాన్ని కూడా మోదీ విమర్శించారు. ఈ ప్రాజెక్టు ఆలోచన 2004లో ప్రారంభమైందని, 2006లో పనుల కోసం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసినా 2014 వరకు ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదని అన్నారు. ఏళ్ల తరబడి ఫైళ్లు ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరుగుతూనే ఉండేవని ఎద్దేవా చేశారు. 2014 తర్వాత కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామని చెప్పారు. గుజరాత్‌లో తనకు లభించిన అనుభవం, అక్కడి ప్రజల నుంచి నేర్చుకున్న పాఠాలను ఢిల్లీకి తీసుకెళ్లానని మోదీ తెలిపారు. ఆ అనుభవంతో దేశవ్యాప్తంగా అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు.

### రూ.35 వేల కోట్ల పనులు

వడోదరలో నిర్వహించిన నమో ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోదీ రూ.35 వేల కోట్లకుపైగా విలువైన పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటిలో పశ్చిమ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌కు సంబంధించిన మూడు కీలక విభాగాలు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారి పనులు, గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు ఉన్నాయి. న్యూ సనంద్, న్యూ మకర్‌పురా, న్యూ ఉంబర్‌గావ్, న్యూ జేఎన్‌పీటీ నుంచి సరుకు రైళ్లను మోదీ ప్రారంభించారు. టాండా రోడ్-వడోదర మధ్య ప్రయాణికుల రైలు సేవలను కూడా ప్రారంభించారు.

### గతిశక్తికి పెద్దపీట

దేశ అభివృద్ధిలో కనెక్టివిటీ, మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యం ఉందని ప్రధాని చెప్పారు. పంద్రాగస్టు సందర్భంగా ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగంలో ప్రస్తావించిన సప్తధార సంకల్పంలో గతిశక్తి కూడా ఒకటని గుర్తు చేశారు. దేశంలోని వివిధ రవాణా మార్గాలను సమన్వయం చేయడం, సరుకు రవాణాను వేగవంతం చేయడం, లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం ద్వారా గతిశక్తి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై కోచింగ్ ఖర్చుల భారం తగ్గించేందుకు కేంద్రం మరో కీలక అడుగు వేస్తోందని మోదీ తెలిపారు. దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయులతో విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి ఏడాది పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పిల్లల కోచింగ్ కోసం మధ్యతరగతి కుటుంబాలు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తున్నాయని చెప్పారు. అలాంటి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

### ఏఐలో యువత నిపుణులు కావాలి

ప్రపంచం వేగంగా మారుతోందని దానికి అనుగుణంగా విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాల అవసరాలు కూడా మారుతున్నాయని ప్రధాని అన్నారు. గతంలో డిగ్రీలకు మాత్రమే ప్రాధాన్యం ఉండేదని, ఇప్పుడు నైపుణ్యాలు కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత యువత నైపుణ్యాలు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐలో భారత యువత ప్రపంచస్థాయిలో నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. 2047 నాటికి దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మోదీ మరోసారి స్పష్టం చేశారు. రవాణా నుంచి విద్య, నైపుణ్యాల వరకు అన్ని రంగాల్లో ఆధునిక మార్పులు తీసుకురావడమే వికసిత్ భారత్ దిశలో కీలకమని పేర్కొన్నారు.

### నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు.

"ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# అరాచకాలను అరికట్టేందుకు అమిత్ షా శాఖ ఏం చేస్తోంది?

దిల్లీలో మణిపూర్‌కి చెందిన సంగీత కళాకారుడిని కొట్టి చంపిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధానిలోనే ఇంటి బయట ఓ తండ్రిని కొట్టి చంపడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పెరుగుతున్న ఈ అరాచకాలను అరికట్టడానికి అమిత్? షా హోం మంత్రిత్వ శాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఇంటి బయట శబ్దం తగ్గించమని చెప్పేందుకు కిందికి వెళ్లిన ప్రముఖ మణిపురి సంగీతకారుడిని కొట్టి చంపారు. దేశ రాజధానిలో తన ఇంటి బయటే ఓ తండ్రి హత్యకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్న నేపథ్యంలో దిల్లీలో నివసిస్తున్న ప్రతి ఈశాన్య ప్రాంతాల కుటుంబం ఒకే ప్రశ్న అడుగుతోంది. ఇక్క మేం సురక్షితంగా ఉన్నామా? ముఖ్యంగా ఈశాన్య ప్రాంతాలకు చెందిన ప్రజలపై జరుగుతున్న ఘటనలను అరికట్టేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, దిల్లీ పోలీసులు ఏం చేస్తున్నారు. పెరుగుతున్న అరాచకాన్ని నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. త్వరిగతిన ద్యరాప్తు జరిపి, దోషులను న్యాయ స్థానం ముందు నిలబెట్టాలి' అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

### ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం : పవన్ ఖేడా

మరోవైపు ఈ ఘటనపై కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ పవన్ ఖేడా కూడా తీవ్రంగా స్పందించారు. సంగీతకారుడి మృతి చుట్టు నెలకొన్న పరిస్థితులకు దారి తీసిన సంస్కృతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సృష్టించాయని ఆరోపించారు. 'దీనిని మద్యం మత్తులో జరిగిన హింసాత్మక ఘటనగా కొట్టిపారేయవచ్చు. కానీ దీని వెనక ఇంకా చాలా ఉంది. గత కొన్నేళ్లుగా బహిరంగ ప్రదేశాల్లో భారీ డీజేలు, రచ్చ చేయడం, నిబంధనలను బేఖాతరు చేయడాన్ని ప్రభుత్వం అలవాటుగా మార్చింది. చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సింది పోయి, అధికారంలో ఉన్నవారు కళ్లు మూసుకోవడం వల్లే నేరస్థుల్లో భయం లేకుండా పోయింది. ఈ దారుణానికి దారితీసిన వాతావరణాన్ని సృష్టించిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదు' అని పవన్? ఖేడా అన్నారు. ఈ ఘటనపై ఈశాన్య భారత (నార్త్ ఈస్ట్) కమ్యూనిటీ ప్రతినిధి సంగీతా దేవి కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విక్రమ్ సింగ్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, ఆయన కుటుంబ భవిష్యత్తును ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మణిపుర్?కు చెందిన సంగీతకారుడు చోంగ్తామ్ విక్ర సింగ్ (54) దిల్లీలోని కిలోక్రి గ్రామంలో కొన్నేళ్లుగా నివసిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆయన ఇంటి సమీపంలో కొందరు ధాబా, డెలవరీ సిబ్బంది మద్యం సేవిస్తూ గట్టిగా అరుస్తున్నారు. దీంతో సింగ్ బయటకు వచ్చి శబ్దం తగ్గించాలని కోరారు. ఇరువురి మధ్య వివాదం తలెత్తడంతో వారు విక్రమ్? సింగ్?పై పిడిగుద్దులు, దెబ్బలతో దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. తీవ్రసంగా గాయపడిన విక్రమ్?ను ఆయన కుమారుడు వెంటనే హోలీ ఫ్యామిలీ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై సన్?లైట్? కాలనీ పోలీస్? స్టేషన్ పీసీఆర్? కాల్ రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, దాడికి దారితీసిన పరిస్థితులు, విక్రమ్ మృతికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

### ఏడుగురు అరెస్ట్

ఘటనకు సంబంధించి పోలీసులు ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అలాగే ఓ బాలుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి. దాడి వెనుక ఉన్న పూర్తి కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ చేపట్టారు. విక్రమ్ సింగ్ మృతికి ఈశాన్య విద్యార్థి సంఘం కూడా సంతాపం తెలిపింది. దిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన నార్త్ ఈస్ట్ స్టూడెంట్స్ సొసైటీ ఆయనను గౌరవనీయమైన మణిపురి సంగీతకారుడిగా పేర్కొంది.

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ముందు, సెప్టెంబర్? 11న దిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ కానున్నారు. ఈ విషయాన్ని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మంగళవారం వెల్లడించారు. తాము కొత్త అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుపై భారత్‌తో చర్చల కోసం ఎదురుచూస్తున్నామని పెస్కోవ్? చెప్పారు. తమ ఎజెండాలో భారత్‌కు ఎస్‌యూ-57 విమానాల విక్రయం కూడా ఉందని ఆయన తెలిపారు. "భారతదేశం మా వ్యూహాత్మక భాగస్వామి. మేము భారత్?ను అత్యంత ముఖ్యమైన మిత్రదేశంగా పరిగణిస్తాం. ఇరుదేశాల నాయకుల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్య చెల్లింపుల్లో అధిక భాగం సొంత కరెన్సీల్లోనే జరుగుతోంది. ఇది క్రమంగా ఇంకా పెరుగుతోంది. రక్షణ, ఇంధనం, రవాణా, శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారం విస్తరిస్తోంది" అని పెస్కోవ్ పేర్కొన్నారు.

### మోదీ, పుతిన్ చాలా సన్నిహితులు

దిల్లీలో సెప్టెంబర్ 12 నుంచి బ్రిక్స్ సదస్సు ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్? వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నాల్లో తన వంతు సహకారాన్ని అందించడానికి భారతదేశం చూపుతున్న సుముఖతను మాస్కో స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. "మరో రెండు రోజుల్లో అధ్యక్షుడు పుతిన్? తన భారత పర్యటనను ప్రారంభిస్తారు. మోదీ, పుతిన్?లు వ్యక్తిగతంగా సన్నిహితులు అనే విషయం మీకు తెలుసు. వారు తమ సంబంధాల విషయంలో ఎంతో ఆచరణాత్మకంగా వ్యవహరిస్తారు. మన ఉమ్మడి ఎజెండాలోని, ద్వైపాక్షిక సంబంధాల్లోని అత్యంత సున్నితమైన అంశాలను కూడా బహిరంగంగా, నిర్మాణాత్మకంగా చర్చించగలిగేంత నిజాయితీ, నమ్మకం వారి మధ్య ఉన్నాయి. ఇది కచ్చితంగా మన మధ్య సహకారానికి సరికొత్త అవకాశాలను తెరుస్తుంది" అని పెస్కోవ్ అన్నారు. భారతదేశంలో కొత్త అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంపై చర్చల కోసం రష్యా ఎదురుచూస్తోందని పెస్కోవ్ తెలిపారు. భారతదేశానికి సుఖోయ్?-57 యుద్ధవిమానాల విక్రయం కూడా తమ ఎజెండాలో ఉందని ఆయన వెల్లడించారు. కొన్ని దేశాలు తమ కరెన్సీలను రాజకీయ అణచివేతకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.

## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

సెప్టెంబర్ నెలలో వర్షాలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాల్లో మాత్రం వర్షాల తీవ్రత తక్కువగానే ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళలో ఇప్పటికే వర్షపాత లోటు కనిపిస్తోంది. మరోవైపు తెలంగాణలో రానున్న రోజుల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తాజా అంచనాల ప్రకారం దక్షిణ ద్వీపకల్పంలో రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితి ప్రాంతాల వారీగా మారనుంది.

### ఏపీలో 45 శాతం వర్షపాతం లోటు

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 7 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే 45 శాతం తక్కువ వర్షం నమోదైంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అధిక వర్షపాత లోటు ఉన్న ప్రాంతాల్లో ఏపీ కూడా ఉంది. రానున్న రోజుల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురిసే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. అయితే వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 11 ప్రాంతంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్-- దక్షిణ ఒడిశా తీరాల సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

### తెలంగాణకు వరుసగా వర్ష సూచన

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాల అవకాశాలు క్రమంగా పెరగనున్నాయి. ఐఎండీ తాజా బులెటిన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత 12 నుంచి 14 వరకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అంటే తెలంగాణలో వెంటనే భారీ వర్షాల పరిస్థితి కాకుండా, రానున్న రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

### తమిళనాడుకు భారీ వర్ష సూచన

దక్షిణాదిలో మరో ముఖ్యమైన మార్పు తమిళనాడులో కనిపించనుంది. సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా సెప్టెంబర్ 11, 12 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. రాయలసీమలో కూడా సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు చెదురుమదురు నుంచి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

### కేరళలోనూ లోటు

కేరళలో జూన్ నుంచి సెప్టెంబర్ 7 వరకు 24 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాబోయే రోజుల్లో మాత్రం కేరళ, మాహే ప్రాంతాల్లో కొన్ని దశల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 8, 9 తేదీలతో పాటు 13, 14 తేదీల్లోనూ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అయితే కేరళలో కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పరిస్థితులు కూడా కొనసాగుతున్నాయి. అందువల్ల రాష్ట్రంలో వాతావరణం ప్రాంతాల వారీగా మారే అవకాశం ఉంది.

### కర్ణాటకలోనూ మారనున్న వాతావరణం

ఉత్తర కర్ణాటకలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో సెప్టెంబర్ 10, 11 తేదీల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సెప్టెంబర్ 12 నుంచి 14 మధ్య దక్షిణ కర్ణాటకలోనూ వర్షాల విస్తృతి పెరగొచ్చని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం దేశంలోని వాతావరణ పరిస్థితులు ఒకే విధంగా లేవు. ఉత్తర, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉండగా, దక్షిణ ద్వీపకల్పంలో మాత్రం వర్షాలు ప్రాంతాల వారీగా మారుతున్నాయి. అందుకే వర్షపాతం లోటు ఉన్న రాష్ట్రాల్లో ఒక్కసారిగా భారీ వర్షాలు కురిసినా మొత్తం లోటు వెంటనే పూడిపోదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 45 శాతం లోటు ఇందుకు ఉదాహరణ. తెలంగాణలో రాబోయే రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం ఉన్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో వర్షాలు పడతాయని చెప్పలేం.

## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్క్వీజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..

దేశవ్యాప్తంగా తీవ్ర వాయు కాలుష్యంతో సతమతమవుతున్న ఢిల్లీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకుల్లో ఆసక్తికరమైన ఫలితాన్ని సాధించింది. 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. తీవ్ర శీతాకాలపు పొగమంచు, విషపూరిత గాలి ఉన్నప్పటికీ.. బెంగళూరు (32వ ర్యాంక్), శ్రీనగర్ (26వ ర్యాంక్) వంటి నగరాలను ఢిల్లీ వెనక్కి నెట్టడం గమనార్హం. అయితే, ఈ ర్యాంకులు నగరాల్లోని గాలి నాణ్యతకు ప్రతిబింబం కాదు. కాలుష్య నియంత్రణకు నగరాలు తీసుకుంటున్న చర్యల ఆధారంగానే ఈ సర్వేను నిర్వహించారు. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో అగ్రస్థానంలో నిలవగా, ఇండోర్ రెండో స్థానంలో, జబల్‌పూర్ (195 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచాయి. ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గతేడాది 32వ స్థానంతో పోలిస్తే ఢిల్లీ తన ర్యాంకును మెరుగుపరుచుకోవడం విశేషం. ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో, పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్రం ఈ సర్వేను నిర్వహిస్తోంది. కేవలం గాలి నాణ్యత స్థాయిలను కాకుండా, కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఈ సర్వే మదింపు చేస్తుంది. రోడ్ల పై దుమ్ము నిర్వహణ, ఘన వ్యర్థాల తొలగింపు, వాహన, పారిశ్రామిక ఉద్గారాల తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, ప్రజల్లో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అందువల్ల, గాలి నాణ్యత తక్కువగా ఉన్న నగరం సైతం.. నియంత్రణ చర్యలను బలంగా అమలు చేస్తే మెరుగైన ర్యాంకు సాధించే అవకాశం ఉంటుంది. ఢిల్లీ విషయంలో ఇదే జరిగింది.

### ఢిల్లీలో వాస్తవ పరిస్థితి

ర్యాంకు మెరుగైనప్పటికీ, ఢిల్లీలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగానే ఉన్నాయి. 2025లో పీఎం10 కణాలు జాతీయ సగటు (60 స్త్ర/ఎట) కంటే చాలా ఎక్కువగా 198 స్త్ర/ఎటగా నమోదయ్యాయి. అలాగే పీఎం2.5 కణాలు కూడా నిర్దేశిత పరిమితి (40 స్త్ర/ఎట) కంటే రెట్టింపునకు పైగా 97 స్త్ర/ఎటగా రికార్డయ్యాయి. 2026 జనవరిలో గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ ×ం ఆంక్షలను కూడా విధించారు. మొత్తం 130 నగరాల్లో ఈ సర్వే నిర్వహించగా, 3-10 లక్షల జనాభా కేటగిరీలో రవుర్కెలా, 3 లక్షల లోపు జనాభా కేటగిరీలో కళింగ నగర్ ప్రథమ స్థానాల్లో నిలిచాయి.

# అమరావతికి భారీ పెట్టుబడుల వెల్లువ



-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలను రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) పరిశీలించింది. వాటి ద్వారా 15,816 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు పేర్కొన్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అధ్యక్షతన ఎస్ఐపీసీ సోమవారం సమావేశమై పెట్టుబడుల ప్రతిపాదనలపై చర్చించింది. వాటిని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది.

ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రూ.3,078 కోట్లతో 675 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎం.వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదన. 1,300 మందికి ఉపాధి కల్పిస్తామని వెల్లడి. ప్రాజెక్టు ఏర్పాటుకు 3,037 ఎకరాలు కేటాయించాలని కోరిన సంస్థ.

వైఎస్సార్ కడప జిల్లాలో సింహాద్రిపురం మండలంలో రూ.950 కోట్లతో 118.80 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రై.లి. ప్రతిపాదన. 800 ఎకరాలు అవసరమని వినతి.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలో రూ.980 కోట్ల పెట్టుబడితో 100 మెగావాట్ల సౌర, పవన హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్న రిసాల్వెన్ టూ ఎనర్జీ ప్రై.లి ప్రత్యక్షంగా, పరోక్షంగా 250 మందికి ఉపాధి కల్పిస్తామని 470 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదన.

రూ.254 కోట్ల పెట్టుబడితో 350 మందికి ఉపాధినిచ్చేలా ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు శ్రీ వసుధ ఫుడ్స్ ప్రై.లి. ప్రతిపాదన.

ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో రూ.222.63 కోట్ల పెట్టుబడితో 300 మందికి ఉపాధి కల్పించేలా ఎగ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రై.లి. ప్రతిపాదన.

చిత్తూరు జిల్లా కుప్పంలో రూ.989 కోట్లతో అగ్రి ఫుడ్ ఇన్నోవేషన్ జోన్ రెండు దశల్లో ఏర్పాటుకు రెడ్‌బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ప్రై.లి. ప్రతిపాదన. 450 మందికి ఉపాధి కల్పిస్తామని వెల్లడి. 200 ఎకరాల్లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఆగ్రో ఇండస్ట్రియల్ మెటా-ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదన.

చిత్తూరు జిల్లాలో రూ.1,388.14 కోట్ల పెట్టుబడితో మల్టీ కమోడిటీ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కు ఏర్పాటు చేస్తామన్న రవోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రై.లి. 1,000 మందికి ఉపాధి కల్పిస్తామని.. ఇందుకోసం బైరెడ్డిపల్లి మండలంలో 40.50 ఎకరాలు అవసరమని ప్రతిపాదన.

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలో రూ.3 వేల కోట్ల పెట్టుబడితో, 2వేల మందికి ఉపాధినిచ్చేలా సిమెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తామన్న మై హోం ఇండస్ట్రీస్ ప్రై.లి.

# ఫించన్ల పండుగకు బృహత్తర అడుగు




**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి మరో బృహత్తర అడుగు వేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దేశంలోనే అత్యధికంగా 62 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక భద్రత పింఛన్లు అందిస్తూ పేదల పండుగ ను నిర్వహిస్తున్న ప్రభుత్వం, తాజాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని విస్తరించాలని నిర్ణయించింది. సాంకేతిక , ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు , ఇతర వృత్తుల వారికోసం సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు కొత్త దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో అందుబాటులో ఉండే నిర్దేశిత ఫారాల ద్వారా అర్హులందరూ తమ పత్రాలను సమర్పించవచ్చని అధికార యంత్రాంగం వెల్లడించింది.అర్హుల ఎంపికలో ఎలాంటి జాప్యానికి, అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం అత్యంత పారదర్శకమైన, స్పష్టమైన సమయ పట్టికను ఖరారు చేసింది. సెప్టెంబర్ 7?16 మధ్య ఈ-కేవైసీ, ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక, సెప్టెంబర్ 17?21 వరకు సాధారణ అర్హత పరిశీలన చేపడతారు. అనంతరం సెప్టెంబర్ 22?24 తేదీలలో భౌతిక , శాఖాపరమైన క్షేత్రస్థాయి ధృవీకరణ పూర్తి చేసి, సెప్టెంబర్ 25?26 తేదీల్లో సెర్ప్ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియ ముగిశాక అర్హులైన అందరికీ దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. వివిధ కేటగిరీలకు అవసరమైన ఆధార్, రైస్ కార్డ్, సదరమ్ , ఆయా సంబంధిత శాఖల ధృవపత్రాలను జతచేసి అక్నాలెడ్జ్‌మెంట్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం ప్రతి నెలా రూ.2,694 కోట్ల వ్యయంతో జనాభాలో 12.88 శాతం మందికి నెలకు రూ.4,000 నుంచి గరిష్ఠంగా రూ.15,000 వరకు భరోసా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 సెప్టెంబర్ 1 వరకు కేవలం పింఛన్ల కోసమే ఏకంగా రూ.73,508 కోట్లు ఖర్చు చేయడం, సంక్షేమం పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. వృద్ధులు, దివ్యాంగులతో పాటు చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు సహా దాదాపు 28 రకాల ప్రత్యేక కేటగిరీలకు పింఛన్లు ఇస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నారు.గతంలో పింఛను పొందాలంటే సచివాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, ఊహాజనిత కారణాలతో కోతలు విధించడం వంటి పరిణామాలు ఉండేవి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రమాణంగా ముందుకు సాగుతోంది. కొత్త దరఖాస్తుల స్వీకరణ ద్వారా క్షేత్రస్థాయిలో అసలైన నిరుపేదలకు, బాధితులకు 100 శాతం సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### సర్కార్ శుభవార్త

కొత్త ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఏపీ సర్కార్ శుభవార్త చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు అందించేందు సిద్ధమైంది. ఈమేరకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. నేటి నుంచి వారం రోజుల పాటు గ్రామ వార్డు, సచివాలయాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను తీసుకోనుంది. మీా ఈ ఫించన్ ఎవరికి వస్తుంది. దీనికి అర్హులు ఎవరి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, దరఖాస్తు చేయడానికి ఏం ఏం పత్రాలు కావాలో ఇక్కడ తెలుసుకుందాం.కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. నేటి నుంచి వారం రోజుల పాటు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో 174 ప్రకారమే లబ్ధిదారుల అర్హతను గుర్తించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారుల నుంచి వచ్చిన దరఖాస్తున్నలు పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి కేటగిరీల వారీగా ఫించన్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. ఈ దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి స్టార్ట్ చేసి 20 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత అర్హులైన వారికి వచ్చే నెల ఒకటి నుంచి ఫించన్లు అందించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ దరఖాస్తు ప్రక్రియ కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే ఔఉూచి వెబ్‌సైట్, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు తమ దరఖాస్తు పత్రాన్ని సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శికి ఇవ్వాలి.. అతను మీా అప్లిక్లేసన్‌లో అన్‌లైన్‌లో ఎంట్రీ చేసి తర్వాత మీారు మళ్లీ ఓ రసీదు ఇస్తారు. తర్వాత మీా అప్లికేషన్లోని వివరాలను ఈకేవైసీ డేటాతో మ్యాచ్ అయితే మీా అప్లికేషన్ తర్వాత దశకు వెళ్తోంది. అలేదంటే మీా దరఖాస్తున్న ఉన్న సమస్యను తెలియజేసి సరైన డాక్యుమెంట్స్‌ను మళ్లీ సబ్‌మిట్ చేయాలని చెప్తారు.

మీారు ఫించన్‌ను అప్ల చేయాలంటే కావాల్సిన పత్రాలు
ఆధార్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికెట్
వితంతు ఫించన్ కోసమైతే.. లబ్ధిదారు భర్త డెత్ సర్టిఫికెట్, భర్త ఆధార్ కార్డు ఉండాలి
ఒంటరి మహిళ పింఛను కోసమైతే పెళ్లైన వారికి కోర్టు జారీ చేసి విడాకుల పత్రం ఉండాలి,
పెళ్లికాని వారికి మ్యారేజ్ అవ్వనట్టు ఓఖీా జారీ చేసిన ధ్రువీకరణ పత్రం కావాలి.
దివ్యాంగుల పింఛను కోసం అయితే.. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న సదరమ్ సర్టిఫికెట్ కావాలి.
హిజ్రాల పింఛన్ కోసం జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం అవసరం

# రెండేళ్ల పాలనకు రెఫరెండమేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు శరవేగంగా సాగుతుండటంతో, ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల పాలనకు రెఫరెండం అవుతాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. సర్వే ఏజెన్సీలు ఇచ్చే ప్రైవేటు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ ఎన్ని వచ్చినా.. గ్రామ , నగర స్థాయిలో ఓటర్లు నేరుగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ఈ ఎన్నికలే అసలైన ప్రజాభిప్రాయానికి నిలువెత్తు అద్దమని నమ్మడంలో సందేహం లేదు. అయితే, ఈ ఎన్నికలను బహిరంగంగా రెఫరెండం గా అంగీకరించేందుకు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా అధికార పక్షం ముందుకు వస్తుందా లేదా అనేది అసలైన ప్రశ్న.సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను తమ ప్రభుత్వ పాలనపై రెఫరెండం అని అధికారికంగా ప్రకటించడానికి ఇష్టపడవు. స్థానిక ఎన్నికల్లో కేవలం రాష్ట్రస్థాయి విధానాలు లేదా సంక్షేమ పథకాలే కాకుండా, స్థానిక అభ్యర్థి ఇమేజ్, కుల సమీకరణాలు, వ్యక్తిగత సంబంధాలు, ధనప్రవాహం వంటి అనేక హైపర్-లోకల్ అంశాలు ప్రభావం చూపుతాయి. ప్రభుత్వంపై ఎంత పాజిటివ్ వేవ్ ఉన్నప్పటికీ, స్థానికంగా ఎంపీటీసీ, సర్పంచ్ , కార్పొరేటర్ అభ్యర్థులపై ఉండే అసంతృప్తి వల్ల కూడా కొన్ని స్థానాలు చేజారే ప్రమాదం ఉంటుంది. అందుకే, అధికార కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ, దీనికి రెఫరెండం ముద్ర వేసి అనవసర రాజకీయ ప్రమాదాన్ని కొనితెచ్చుకోదు.మరోవైపు, ప్రైవేటు సర్వేల ను పక్కన పెడితే.. స్థానిక పోరులో వచ్చే ఫలితాలే అసలైన గ్రౌండ్ రియాలిటీని సూచిస్తాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన సంచలనాత్మక తీర్పు తర్వాత, కూటమి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు , అమరావతి అభివృద్ధి వంటి పరిణామాలు ప్రజల్లో ఎంతవరకు సానుకూలతను నింపాయో ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. గ్రామీణ ,పట్టణ ఓటర్లు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారా లేదా అనేది బ్యాలెట్ బాక్సుల ద్వారా నిరూపితమవుతుంది. ఇక ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఈ రెఫరెండం వాదనను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు, హామీల నెరవేర్పులో జరుగుతున్న జాప్యానికి ఈ ఎన్నికలే కొలమానం అని ప్రచారం చేయడం ద్వారా ఓటర్లను తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. అయితే, జగన్ పార్టీ నిజంగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అధికార పార్టీకి కౌంటర్ ఇవ్వాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రతీ స్థానంలోనూ గట్టి పోటీని ఇచ్చి ఓటర్లలో నమ్మకాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పరంగా చూస్తే, ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, మిత్రపక్షాల మధ్య సమన్వయం ఎంతవరకు బలపడిందో తేల్చే వేదికగా మారనున్నాయి. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల స్థాయిలో టిక్కెట్ల కేటాయింపులో పార్టీల మధ్య ఘర్షణలు రాకుండా చూసుకోవడం కూటమి పెద్దలకు సవాలుగా మారనుంది.కూటమి నేతలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపి భారీ విజయాన్ని సాధిస్తే, అది వైఎస్ఆర్‌సీపీ నైతిక ధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కూటమి పాలనకు ప్రజల ఆమోదముద్ర పడినట్లే అవుతుంది. సాంకేతికంగా లేదా అధికారికంగా ఏ పార్టీ కూడా ఈ స్థానిక పోరును పాలనా రెఫరెండం అని ఒప్పుకోకపోయినా, రాజకీయ విశ్లేషకుల దృష్టిలో మరియు ప్రజల ఆలోచనల్లో ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ పనితీరుకు వేసే గ్రేడింగ్ మార్కులే. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలకు స్పష్టమైన పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను, మూడ్‌ను నిర్దేశిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు

## ఉత్తరాంధ్రలో వైఎస్సార్సీపీకి బిగ్‌షాక్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అనుచరులతో కలిసి పసుపు కండువా కప్పుకొన్నారు. శ్రీను కుమార్తె సిరి సహస్ర, ఆమె అనుచరులు కూడా తెలుగుదేశం పార్టీ చేరారు. పార్టీలో చిన్న శ్రీను చేరిక కార్యక్రమానికి మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకట్రావు, కొండ్రు మురళి, కోళ్ల లలితకుమారి తదితరులు హాజరయ్యారు.

అనంతరం చిన్న శ్రీను మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు టీడీపీలో చేరానని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వం బలోపేతం కావాలని ఆకాక్షించారు. తనను టీడీపీలోకి ఆహ్వానించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారు ఇంకా చాలామంది ఉన్నారని చిన్న శ్రీను వ్యాఖ్యానించారు.

చిన్న శ్రీను రాజీనామాకు వ్యక్తిగత కారణాలే కారణమని ఆయన పైకి చెప్తున్నప్పటికీ, అసలు కారణం పార్టీ అంతర్గత పోరు, కుటుంబ విభేదాలేనని జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు, చిన్న శ్రీనుకు మధ్య తీవ్ర స్థాయిలో 'కోల్డ్ వార్ ' నడుస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో వైఎస్సార్సీపీ బలోపేతానికి, కేడర్‌ను నడిపించడంలో చిన్న శ్రీను కీలక పాత్ర పోషించారు.

అయితే గత కొంతకాలంగా పార్టీ కార్యకలాపాల్లో చిన్న శ్రీను ప్రాధాన్యతను తగ్గించేందుకు బొత్స వర్గం ప్రయత్నాలు చేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా భీమిలి నియోజకవర్గ బాధ్యతలతో పాటు జిల్లా రాజకీయాల్లో చిన్న శ్రీను స్వతంత్రంగా వ్యవహరించడం బొత్సకు నచ్చలేదని, ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నెలకొందని ప్రచారం సాగుతోంది. ప్రాధాన్యం తగ్గించే కుట్రలు సహించలేకే చిన్న శ్రీను వైఎస్సార్సీపీని వీడారని ఆయన అనుచర వర్గం స్పష్టం చేస్తోంది. చిన్న శ్రీను రాజీనామా ఉమ్మడి విజయనగరం జిల్లా వైసీపీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపింది.

## అభివృద్ధితో ఓటు బ్యాంక్‌ను పెంచుకుందాం

-మొదటిపేజీ తరువాయి

అన్ని ప్రాజెక్టులు పూర్తయితే 1250 నుంచి 1400 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గూగుల్ వంటి డేటా సెంటర్లతో లక్షల మందికి ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని, నీటి లభ్యత సమస్యే కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. 'గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలను టీం స్పిరిట్‌తో ఆధార సహితంగా తిప్పికొట్టాలి. కుప్పం వెళ్లి టీచర్లను బెదిరించే స్థాయికి వైఎస్సార్సీపీ అనుకూల మీడియా దిగజారింది. ఇలా బరితెగించేవారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. జెన్‌జీ ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటూ రియల్‌టైమ్ నిర్ణయాలతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని' చంద్రబాబు సూచించారు. ఉచిత ఇసుక విధానంపై కూడా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలిచ్చారు. ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేందుకు ప్రభఉత్వం ఏడాదికి రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుంటోందని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవాలని ప్రతి ఇసుక రీచ్‌లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మద్యం విక్రయాల్లో ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా పరిష్కరిస్తే ఎమ్మెల్యేలకు మంచి బ్రాండ్ వస్తుందన్నారు.

ఎల్‌నినో దెబ్బకు రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తోందని, అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 54 శాతం వర్షపాత లోటు నమోదైన వేళ, రిజర్వాయర్లలో నీటి నిల్వలు 737 నుంచి 530 టీఎంసీలకు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల రాబోయే రోజుల్లో మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

"జెన్?జీ ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని, నిర్ణయాలు తీసుకోవాలి. రియల్‌టైమ్ నిర్ణయాలతో దూకుడుగా జెన్?జీ ఉంది. ఉచిత ఇసుక. ఇతర రాష్ట్రాలకు వెళ్తే అడ్డుకోవాలి. ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం వదులుకుని ఉచిత ఇసుక ఇస్తున్నాం. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ మనమే గెలవాలి. సర్, రిజర్వేషన్లపై కొంతమంది కోర్టులకు వెళ్లారు. మేయర్లు, ఛైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని నిర్ణయించాం. ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలనే ఈ ప్రక్రియ చేపట్టాం."-
చంద్రబాబు, ముఖ్యమంత్రి

## 13 రంగాలతో ఇండస్ట్రియల్ కారిడార్లు

-మొదటిపేజీ తరువాయి

తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో గ్రామసభలు పూర్తి చేసి, చురుగ్గా భూములను సమీకరిస్తోంది. రాజధాని ప్రాంతంలో తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలుపుతూ మొత్తం 26 గ్రిడ్ రోడ్లను నిర్మిస్తున్నారు. ఈ రోడ్లను నేరుగా ఐఆర్‌ఆర్‌తో అనుసంధానం చేయనున్నారు. ఫలితంగా ఐఆర్‌ఆర్ నుంచి రాజధానిలో ఎక్కడికైనా సులభంగా రాకపోకలు సాగించే వీలు కలుగుతుంది.

### పర్యావరణ పరిరక్షణ

ఐఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్ మధ్యలో టౌన్‌షిప్‌లు, అభివృద్ధి కారిడార్లు ఏర్పాటు చేయనున్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు సైతం సీఆర్డీఏ పెద్దపీట వేస్తోంది. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఐఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్ మధ్య ఉన్న సారవంతమైన వ్యవసాయ భూములను రక్షిత ప్రాంతాలుగా గుర్తిస్తారు. చట్టబద్ధంగా వాటిని పట్టణీకరణ నుంచి కాపాడతారు.

తెనాలి, గుడివాడ ప్రాంతాల్లో భారీ లాజిస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

మురుగు నీటి శుద్ధి, మంచినీటి శుద్ధి ప్లాంట్ల కోసం ప్రత్యేకంగా స్థలాలు కేటాయిస్తారు.

నదులు, ఉప నదులు, కొండలను రక్షిత ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక జోన్‌లుగా ప్రకటిస్తారు.

రాజధాని పరిధిలోని సాంస్కృతిక, వారసత్వ ప్రదేశాలను స్మారక చిహ్నాలుగా పరిరక్షిస్తారు.

ప్రభుత్వం ఈ ప్రణాళికలను ఆమోదించిన వెంటనే తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది.

13 రంగాలతో ఇండస్ట్రియల్ కారిడార్లు : ఐఆర్‌ఆర్‌కు భూసమీకరణ కొలిక్కి వస్తుండటంతో, ఆ మార్గం వెంట చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై సీఆర్డీఏ ప్రధానంగా దృష్టి సారించింది. మాస్టర్ ప్లాన్ ఆధారంగా, స్థానిక వనరులను వినియోగించుకుంటూ కారిడార్లను డిజైన్ చేస్తోంది. జాతీయ రహదారులతో ఐఆర్‌ఆర్ అనుసంధానమయ్యే ప్రాంతాలు ఇందులో కీలకం కానున్నాయి. మొత్తం 13 రంగాలకు చెందిన పరిశ్రమలతో అభివృద్ధి కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్), టెక్స్‌టైల్స్, నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్, రబ్బర్ అండ్ ప్లాస్టిక్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాబ్రికేటెడ్ మెటల్స్, పర్యాటకం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఐటీ, ఆక్వాకల్చర్ రంగాల పరిశ్రమలను ఇక్కడ భారీగా ప్రోత్సహించనున్నారు.

## స్టీల్ ప్లాంట్ ఆస్తులు వేలం

**విశాఖపట్టణం :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మిగులు భూముల్ని మరోసారి వేలం నిర్వహించబోతున్నారు. విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, గాజువాక ఆటోనగర్ ప్రాంతం ఉన్న 459 ప్లాట్ల విక్రయానికి ఎన్‌ఎల్‌ఎంసీ (నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్) రూ.858.68 కోట్ల రిజర్వ్ ధరతో ఈ?ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నిధుల సమీకరణ, అసెట్ మానిటైజేషన్‌లో భాగంగా వేలంపాటకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సీతమ్మధార పరిధిలో ఉన్న హెచ్‌బీ కాలనీలో 456 ప్లాట్లు 87,949.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.. వాటిని రూ.838.93 కోట్ల రిజర్వ్ ధరతో వేలానికి సిద్ధమయ్యారు. అలాగే గాజువాక ఆటోనగర్‌లోని బ్లాక్? 2లో 2,728 చదరపు గజాలలో, మూడు బ్లాక్?3లోని 2894.44 చదరపు గజాల్లో ఉన్న రూ.19.75 కోట్లు విలువైన ప్లాట్లను వేలం వేయనున్నారు.ఈ ఏడాది అక్టోబర్ 12వతేదీన ఉదయం 11 గంటల నుంచి 243 ప్లాట్లకు.. 16వతేదీన ఉదయం 11 గంటల నుంచి 216 ప్లాట్లకు వేలం నిర్వహించనున్నారు. అక్టోబర్ 12న 243 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అక్టోబర్ 16న 216 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 14 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్

# పేదల భూములకు రక్షణ కల్పించాలి,పట్టాలు ఇవ్వాలి.

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 8 : (మీ వార్త ప్రతినిధి )**

పంగిడిగూడెం సీలింగ్ భూములలో సాగు చేస్తున్న పేదలకు హక్కు పత్రాలు ఇవ్వాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదల సాగు చేస్తున్న భూముల్లో ఎరువులు చల్లి పంటను పేదలకు స్వాధీనం చేసిన సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రెస్ న్యూస్, జంగారెడ్డిగూడెం 8:- పేదల భూములకు రక్షణ కల్పించాలని,పంగిడిగూడెంలో సీలింగ్ భూములను సాగు చేస్తున్న పేదలకు పట్టాలు, పాస్బుక్కులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వందలాదిగా పేదలు ర్యాలీ చేస్తూ పంట భూములకు చేరుకొని పంట వేసినా భూముల్లో ఎరువులు చల్లి భూములను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టాలు అందరికీ సమానమే అని చెబుతూ పేదలు సాగు చేసుకుంటున్న భూములకు చట్టాల వర్తించవాని ప్రశ్నించారు. సీలింగ్ చట్ట ప్రకారం భూమిలేని పేదలు సీలింగ్ భూముల్లో సాగు చేసుకుంటే పేదలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని ఏద్దేవా చేశారు. అక్రమంగా ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను భూస్వాములు ఆక్రమించుకొని అనుభవిస్తుంటే ఎలాంటి కేసులు భూ స్వాములపై లేవా అని మండిపడ్డారు. గత 15 ఏళ్ల నుండి పేదలు ఈ భూముల కోసం పోరాడుతూ గత ఐదేళ్ల నుండి ఈ భూముల్లో పంట వేసుకొని సాగు చేస్తుంటే భూస్వాములకు కళ్ళు కుట్టాయని విమర్శించారు. పేదల సాగు చేస్తున్న భూములకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రెవెన్యూ



శాఖపై ఉందన్నారు. ఇప్పటికీ పంగిడిగూడెం గ్రామంలో వందలాది ఎకరాలు సీలింగ్ భూములు భూస్వాముల కబంధహస్తాల్లో అన్యాక్రాంతమయని మండిపడ్డారు. సర్వేనెంబర్ 215 /3 లో సుమారు 32 ఎకరాలు సీలింగ్ భూములలో పేదలందరూ ఎరువులు చల్లారని తెలిపారు. ఈ భూముల్లో చట్ట విరుద్ధంగా ఆయిల్ ఫామ్ పంట భూస్వాములు సుమారు ఆరున్నర ఎకరాల్లో వేసి అక్రమంగా సాగు చేసుకోవడం చట్టరీత్యా నేరం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి వాటిపై రెవెన్యూ శాఖ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. భూస్వాములు ఇచ్చే లంచాలకు తెగమరిగి పేదలపై అక్రమ కేసులు పెట్టి పేదల భూములను కట్టబెట్టే విధంగా రెవెన్యూ శాఖ అధికారులు వ్యవహారం ఉందని విమర్శించారు. భూముల్లో సాగు చేస్తున్న పేదలతో రెవెన్యూ అధికారులు స్పందించాల్సింది పోయి పోలీసుల స్పందించడం ఏంటో హాస్యాస్పదంగా ఉందన్నారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులకు కూడా భూస్వాములు లంచాలకు లొంగి పోయారాని ప్రశ్నించారు. సర్వే నంబర్ 150, 74, 216, 132, 120/1, 120/2, 1/2, 1/1 లలో సుమారు 200 ఎకరాల సీలింగ్ భూములు ఉన్నాయని తెలిపారు. ఈ భూములపై వెంటనే ప్రభుత్వం సర్వే చేసి పేదలకు పంపిణీ చేయాలని కోరారు.లేనిపక్షంలో రాబోయే కాలంలో ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ ల్యాండ్ సీలింగ్ భూములు అన్యకాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదల పంచాలని కోరారు. రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని కోరారు. సీలింగ్ భూములు అమ్మకాలు కొనుగోలు రిజిస్ట్రేషన్ లో అక్రమంగా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల సాగు చేస్తున్న భూములకు రక్షణ కల్పించాలని, పట్టా, పాస్బుక్ పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో పంగిడిగూడెం గ్రామంలో మిగిలి ఉన్న సీలింగ్ భూములు పేదల పంచేంతవరకు వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందని ఈ పోరాటంలో పేదలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం జీవరత్నం. స్థానిక నాయకులు ఎం.బాలరాజు, కె.సుబ్బారావు, జిబాలయ్య, జి. మరియమ్మ, ఏ. కాంతమ్మ, ఎం.కుమారి, ఎస్. నాగమణి డి రాజు బి సురేష్ ఎం రత్నకుమారి మరియు 100 మంది పేదలు పాల్గొని నిర్వహించారు ఎం జీవరత్నం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

# జంగారెడ్డిగూడెం మత్తు ఇంజెక్షన్ల రాకెట్ పై ఉక్కుపాదం

**జంగారెడ్డిగూడెం మత్తు ఇంజెక్షన్ల విక్రయాలపై పోలీసుల విచారణ వేగవంతమైంది.**

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 8: (మీ వార్త ప్రతినిధి)**

అసలేం జరిగింది?

- వేగవరం హైస్కూల్ సమీపంలోని పామాయిల్ తోటలో వందలాది వాడేసిన ట్రామడాల్ ఇంజెక్షన్లు, సిరంజిలు కుప్పలుగా పడి ఉండటాన్ని స్థానిక రైతులు గుర్తించి డ్రగ్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇచ్చారు.
- దీనిపై డ్రగ్ ఇన్స్పెక్టర్ పి.మల్లిఖార్జునరావు, ఏలూరు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎం.విక్రమ్ రెడ్డి బృందాలు తోటను పరిశీలించి బ్యాచ్ నంబర్ల ఆధారంగా విచారణ ప్రారంభించారు. 0212

గతంలో నమోదైన కేసు -

ఈ ఘటనపై గతంలో నమోదైన కేసులో భాగంగా అధికారులు లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ, విరూప పెద్దింటి మెడికల్ ఏజెన్సీలపై మెరుపు దాడులు చేశారు. ఒక ఏజెన్సీకి హైదరాబాద్ నుంచి 3 నెలల్లోనే దాదాపు 20 వేల ట్రామడెక్స్ ఇంజెక్షన్లు దిగుమతి అయినట్లు గుర్తించారు, అయితే బిల్లులు, స్టాక్ రిజిస్టర్లలో పొంతన లేకపోవడంతో అనుమానాలు బలపడ్డాయి. ఈ కేసులో గతంలో ఒక వ్యక్తి (లక్ష్మీ శ్రీనివాస ఏజెన్సీ నిర్వాహకుడు కిషోర్) అరెస్ట్ అయ్యి, డాంగేనగర్ లోని వుడ్ కార్వింగ్ వర్క్ షాప్ లో దాచిన 7,550 ఇంజెక్షన్లు సీజ్ చేశారు. 2ట47

తాజా పరిణామం - 5గురు అరెస్ట్

మీరు తెలిపిన సమాచారం ప్రకారం, ఆ కేసు దర్యాప్తును కొనసాగిస్తూ పోలీసులు మరోసారి మెడికల్ ఏజెన్సీలపై దాడులు నిర్వహించారు.

- దర్యాప్తులో మరో 5గురు వ్యక్తులను అరెస్ట్
- వారి వద్ద నుంచి 880 ట్రామడోల్ మత్తు ఇంజెక్షన్ ఆంప్యూల్స్, ఫోన్లు, రికార్డులు సీజ్
- రూ.5 ల ఇంజెక్షన్ ను రూ.20 నుంచి రూ.50 వరకు యువతకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది



డీఎస్పీ హెచ్చరిక

అక్రమంగా నార్కోటిక్ మందులు, మత్తు ఇంజెక్షన్ల వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని, చీణూూ చాష్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

ఈ రాకెట్ లో మరిన్ని లింకులు ఉన్నాయా, తెలంగాణలోని అశ్వారావుపేట వరకు సరఫరా జరిగిందా అనే కోణంలో కూడా పోలీసులు, జూూ+ాజు

# మచిలీపట్నం సాహితీ మణిహారం... డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి....

**సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులులంకిశెట్టి బాలాజీ...**

**మచిలీపట్నం,సెప్టెంబర్ 8(మీ వార్త ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతి మీదగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పురిటిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి మచిలీపట్నం సాహితీ మిత్రుల సభ్యురాలు కావడం మచిలీపట్నానికే గర్వకారణం అని సాహితి మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతిని సాహితీమిత్రుల తరపున అభినందించారు. డాక్టర్ ఓలేటి సాహితిమితులు సంస్థ సభ్యురాలుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రావి రంగారావు "పద్య కవితలు ఒక పరిశీలన" అనే అంశంపై ఎం. ఫిల్ చేయటం "రావూరి భరరాజు పాకుడు రాళ్లు ఒక పరిశీలన అనే అంశంపై పి.హెచ్.డి పొందిన ఉత్తమ తెలుగు ఉపాధ్యాయిని ఓలేటి అని బాలాజీ అన్నారు.. ఆమె ఇప్పటికే నాలుగు పుస్తకాలు రచించి సాహితీ సేవలో తన వంతు సహాయ అందించాలని అన్నారు. సర్వ శిక్ష అభియాన్ వారి కృష్ణా తరంగాలు పిల్లల మాసపత్రిక



సంపాదక వర్గం పనిచేయటం, మచిలీపట్నం సాహితీ మిత్రులు పక్షాన "కొత్త పూలు" కవితా సంకలనం పద్య పుష్పకం అనే పద్య కవిత సంకలనం, తేనె చినుకులు బడి పిల్లల కవిత సంకలనాలకు సంపాదకత్వం వహించి తనదైన శైలిలో సాహిత్య రంగానికి ఓలేటి సేవలందించారని బాలాజీ అన్నారు. 2019, 2022 సంవత్సరాలలో కృష్ణాజిల్లా విద్యాశాఖచే ఉత్తమ ఉపాధ్యాయరాలు పురస్కారాలు, రాష్ట్రస్థాయి పద్యాల పోటీలలో వచ్చినా కవిత పోటీలలో అనేక బహుమతులు ప్రశంసా పత్రాలు పొంది కవన కిరణాలు సాహిత్య సంస్థ ద్వారా కవిరత్న అనే బిరుదు, వాగ్దేవి కళా పీఠం ద్వారా కవికోకిల బిరుదు, 2023లో మహిళా రత్న 2024 లో గిడుగు పురస్కారాలను, గుంటూరు సాహితీ మిత్రులు సంస్థ ద్వారా "జీవన సాఫల్య పురస్కారాలు" పొంది నేడు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాబడి రాష్ట్రస్థాయిలో మచిలీపట్నం సాహితి మిత్రుల సంస్థ కి గుర్తింపు తీసుకొచ్చిన ఓలేటి ఉమా సరస్వతి రాబోయే రోజుల్లో జాతి స్థాయిలో కూడా పురస్కారాలు అందుకోవాలని సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ కార్యదర్శి మేడిశెట్టి యోగేశ్వరరావు అన్నారు. సాహిత్య రంగంలో తనను ఉన్నతంగా తీసుకెళ్లడానికి ఎంతో సహకరించిన మచిలీపట్నం సాహితి మిత్రులు సంస్థ సభ్యుల సహకారం మరువలేనిదని డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి అన్నారు.

## బాలికలకు రక్షణ కవచంలా శక్తి యాప్ - గ్రామీణ సీఐ శ్రీనివాసరావు

**పెంటపాడు, సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** ప్రస్తుత సమాజంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బాలికల సంరక్షణ బాధ్యత వారి చేతుల్లోనే ఉందని, ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన శక్తి యాప్ ను వినియోగించుకుని తమ రక్షణను పోలీసులకు అప్పగించాలని తాడేపల్లిగూడెం రూరల్ సీఐ బి. శ్రీనివాసరావు అన్నారు.పెంటపాడు డి.ఆర్. గోయింకా ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, యాంటీ రాగింగ్, ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ బాలికల పాలిట రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులు ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ముందుకు రావాలని, సమస్యలను ఎదుర్కోవాలని సూచించారు. ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా రక్షణగా పనిచేస్తుందో వివరించారు. రాగింగ్ కు పాల్పడితే ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.





## నూతన పెన్షన్ నమోదు కు పోటేత్తిన లబ్ధిదారులు



**టి నరసాపురం, సెప్టెంబర్ 8 (మీ వార్త విలేఖరి ):** నూతన పెన్షన్ నమోదు కార్యక్రమాన్ని సమీక్షించిన కూటమి నాయకులు టెన్షన్ ఎందుకు పెన్షన్ ఉండగా అంటూ టీ నర్సాపురం మండల కూటమి నాయకులు నూతన పెన్షన్ నమోదు కార్యక్రమం లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని సచివాలయం -2కార్యాలయంలో ప్రభుత్వం కల్పించిన నూతన పెన్షన్ అర్హులైన లబ్ధిదారుల నమోదు కార్యక్రమాన్ని మండల కూటమి నాయకులు సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు డప్పు కళాకారులు చర్మ కళాకారులు కళ్ళు గీత కార్మికులు హెల్త్ పెన్షన్ తదితర అర్హులైన లబ్ధిదారులు ఈనెల 16 వరకు ఆన్లైన్ లో సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించుకోవాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన నమోదు అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. అధికారులు సిబ్బంది కూడా లబ్ధిదారులతో ఓపికగా వ్యవహరించాలని వారికి న్యాయం జరిగే విధంగా ఆన్లైన్ నమోదు చేయాలని సకాలంలో కార్యాలయాలకు హాజరుకావాలని కోరారు. త్వరగా పని పూర్తి చేసి పంపాలని అదేవిధంగా లబ్ధిదారులకు అసౌకర్యం కలవకుండా టెన్త్ ఏర్పాటు చేయాలని చూడాలని త్రాగునీరు కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేవరకు ఫంక్షన్ నమోదు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని కూటమి కార్యకర్తలను కోరారు,సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులు సోషల్ మీడియాలో పెన్షన్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మల్ల నాగార్జున, జనసేన నాయకులు యూత్ లీడర్ పింగుల మధు, పాలేటి సత్యనారాయణ,పబ్బు జయరాజు,కృష్ణాపురం ,భూక్య హరి పంచాయతీ కార్యదర్శి కె ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ దేశవత్ వెంకట్రావు,డిజిటల్ అసిస్టెంట్ భూక్య దివ్య భారతి, మహిళా పోలీస్ నిలోఫర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో వలవల తాతాజీ కి అభినందన సత్కారం ??



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 8:(మీ వార్త ప్రతినిధి)** జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలో భాగంగా జిల్లా స్థాయిలో కమిటీలో నియమించిన నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ వలవల తాతాజీని జనసేన నాయకులు సన్మానించారు ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య జిల్లా సెక్రెటరీ గురూజీ ఉమామహేశ్వరి జనసేన పార్టీ నాయకులు చింతల నాని షేక్ పీరు, ఉక్కుర్తిసీతారాం, వాసా రామకృష్ణ , ఆది విష్ణు,పీతల కృష్ణ, షేక్ హసీనా మస్తాన్ ,వసంతాటి మంగరాజు ఊదర బాబీ,దుద్దే కిషోర్ ,బాదరాల నరేష్, కొల్లిపర ఆనంద్, దొండపాటి పండు, రామారావు , త్రినాథ్, అగస్త్య విజయ్ ,చింతల శీను, చావా ఓంకార కర్రీ సాయి మోత్కూర్ సతీష్ ,కోరే కుసుమ, రాంబాబు, యర్ర అప్పారావు, నయీం,మరియు జనసైనికులు పాల్గొన్నారు మేక ఈశ్వరయ్య మాట్లాడుతూ గ్రౌండ్ స్థాయిలో కష్టపడ్డ తాతాజీ కి జిల్లా స్థాయి కమిటీలో పదవి రావడం మా అందరికీ చాలా ఆనందంగా ఉంది కష్టపడ్డ వారికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ గారు మరోసారి రుజువు చేశారు అని తెలియజేశారు స్థానిక సంస్థల జిల్లా సహకార సభ్యుడిగా నియమించబడిన వలవల తాతాజీ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో పోటీ చేద్దామని అభ్యర్థులు ఎవరైతే ఉన్నారో గెలిచే వారికి పార్టీ అండగా ఉంటుందని నిష్పక్షపాతంగా అందరికీ కౌన్సిలర్ గా పోటీ చేసే శక్తి సామర్థ్యం ఉన్న వ్యక్తులు ను గుర్తించడం నా బాధ్యత అని నిర్ణయించడం అధిష్టానంది అని తెలియజేశారు నాకు ఈ అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు??

## కాశిపట్నం,అనంతగిరి లో ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారి పర్యటన..

**- ఏ ఐ స్క్రీనింగ్,రేషన్ నాణ్యతపై ముఖాముఖి!**

**అనంతగిరి,సెప్టెంబర్ 8 ( మీ వార్త )**



రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.సూర్య కుమారి మంగళవారం కాశిపట్నం మరియు అనంతగిరి-1 అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.కేంద్రాల్లో అందుతున్న సేవలు, లబ్ధిదారులకు అందుతున్న పౌష్టికాహారం మరియు డిజిటల్ సేవల అమలు తీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్శనలో భాగంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను స్వయంగా వీక్షించి,అంగన్వాడీ సిబ్బంది పనితీరును అంచనా వేశారు.పిల్లల వికాసానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రారంభ బాల్య వికాస స్క్రీనింగ్) ప్రక్రియ కేంద్రాలలో ఎలా సాగుతుందో నిశితంగా పరిశీలించారు.అనంతరం కేంద్రానికి వచ్చిన తల్లులతో ఆమె నేరుగా మాట్లాడారు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణ రికార్డులను తనిఖీ చేస్తూ,బరువు మరియు ఎత్తులను క్రమం తప్పకుండా నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకానికి అర్హులైన లబ్ధిదారులందరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందుతోందా లేదా అని లబ్ధిదారులను అడిగారు.కేంద్రాలకు సరఫరా అవుతున్న బాల సంజీవని ఆహార నిల్వలు కరెక్ట్‌గా ఇస్తున్నారా, వాటి నాణ్యత ఎలా ఉంది అని తల్లులను ప్రశ్నించి సమాచారం సేకరించారు.అలాగే అంగన్వాడీ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు సక్రమంగా జరుగుతున్నాయా,అందులో తల్లుల భాగస్వామ్యం ఎలా ఉందనే విషయాలపై ఆరా తీశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులందరికీ నాణ్యమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఎన్.సుగుణ,సూపర్వైజర్లు ఎస్.కె.షకీలా, సంతోషి కుమారి మరియు అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఏఐసీసీ పెద్దలతో శౌంరి నాగరాజు భేటీ

**పెడన సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** షర్మిల నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా " ఓబీసీ హక్ కా హూంకార్ " ఉద్యమం- శౌంరి నాగరాజు న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఓబీసీల హక్కుల సాధన, కుల గణన అమలు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న " ఓబీసీ హక్ కా హూంకార్" మహా ఉద్యమానికి సంబంధించి నేడు న్యూఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ లో జరిగిన జాతీయ ఓబీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్ శౌంరి నాగరాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కోఆర్డినేటర్ ఇంచార్జి కొప్పుల రాజు , నేషనల్ ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్ గారి నాయకత్వం, ఓబీసీ విభాగం జాతీయ నాయకుల సమక్షంలో జరిగిన ఈ కీలక సమావేశంలో రాబోయే 100 రోజుల పాటు దేశవ్యాప్తంగా నిర్వహించనున్న "ఓబీసీ హక్ కా హూంకార్" ప్రచార కార్యక్రమం పై సమగ్రంగా చర్చించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓబీసీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించాల్సిన హక్కులు, అవకాశాల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.



ముఖ్యంగా కుల గణన చేపట్టాలనే డిమాండ్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాట కార్యాచరణ రూపొందించారు.రాబోయే 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని జాతీయ స్థాయి నుంచి రాష్ట్రాలు, జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వరకు విస్తరించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. కుల గణన ఆవశ్యకతను ప్రజలకు వివరించేందుకు భారీ ఎత్తున ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓబీసీల గొంతును దేశవ్యాప్తంగా బలంగా వినిపించాలని నాయకులు తీర్మానించారు.ఈ ఉద్యమం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వం లో కేవలం రాజకీయ కార్యక్రమం కాదని, దేశంలోని కోట్లాది వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం మరియు హక్కుల సాధన కోసం చేపడుతున్న చారిత్రాత్మక పోరాటమని శౌంరి నాగరాజు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు, యువత, మేధావులు మరియు వెనుకబడిన వర్గాల ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, "కుల గణన -- బీసీల హక్కుల సాధన" అనే ప్రధాన లక్ష్యంతో రాబోయే 100 రోజుల పాటు ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగించాలని సమావేశంలో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.బీసీల ఐక్యతే మా బలం... బీసీల హక్కుల సాధనే మా లక్ష్యం... కుల గణన కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తాం అని శౌంరి నాగరాజు స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వం నూతన పెన్షన్ లు యిస్తుంటే, గొడ్డలి రప్పా రప్పాఅనే పార్టీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లుంది...

పిన్నెంటి రత్తయ్య

**కృత్తివెన్ను సెప్టెంబర్ 8(మీ వార్త ప్రతినిధి)** ఒకవైపు 6 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణం, మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం నిర్మాణం, ఇంకోవైపు గూగుల్ డేటా సెంటర్, కియా కార్ల పరిశ్రమ, వంటి అంతర్జాతీయ కంపెనీల ఏర్పాటు లతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేక కుళ్ళుమోతు గొడ్డలి పార్టీ నాయకులు తమకున్న బులుగు మీడియా, పెయిడ్ మీడియా, పెయిడ్ యూట్యూబ్ ఛానల్స్, పక్షి మీడియా ద్వారా కూటమి ప్రభుత్వం పై ఎంత విషం చిమ్ముతున్న కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ పరిపాలన ముందు అవేమి పనికిరాక అల్లాడుతున్న ఈ తరుణంలో ఒకవైపు స్థానిక ఎన్నికలు గొడ్డలి పార్టీ నాయకులకు తలకు మించిన భారంలా మారి ఆ పార్టీ మాజీ మంత్రులే పోటీకి విముకత చూపుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం కొత్త లబ్బిదారులకు సైతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు యివ్వడానికి శ్రీకారం చుట్టడం గొడ్డలి పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదని మీ ప్రభుత్వంలో దొంగ సర్టిఫికెట్లు తో మీ కార్యకర్తలు అనుచరులకు అర్హతతో సంబంధంలేకుండా పెన్షన్ లు ఇప్పించుకుని నిజమైన లబ్ధిదారులను ఆఫీసులు చుట్టూ తిప్పి మోసం చేసింది మీరుకాదా అర్హతలతో సంబంధం లేకుండా ప్రయోజనాలు అందాన్ని ఆరోపణలు పై అప్పట్లో ఎందుకు నోరు మెదపలేదు ప్రజాధనాన్ని పథకం పేరుతో పక్కదారి పట్టించి రాజకీయ ప్రచారానికి వాడుకున్నది ఎవరు సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి పథకాలను రాజకీయ ఆయుధాలు మార్చింది ఎవరో ప్రజలకు బాగా తెలుసు కూటమి ప్రభుత్వం వ్యవస్థలను ప్రక్షాళనచేస్సుంటే తమ గొంతు పాలనలోని లోపాలు బయటపడుతాయనే భయంతో వైసీపీ నేతలు కొత్త డ్రామాలు మొదలు పెట్టారు మీ పాలనలో పెన్షన్ల పేరుతో జరిగిన అవకతవకలకు లెక్క చెప్పండి ఆతర్వాత కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు గురించి మాట్లాడండి పెన్షన్లపై రాజకీయం చేసేముందు మీ ఐదేళ్ళ పాలనకు ప్రజలముందు లెక్క చెప్పే దమ్ముందా పేట్రియాట్స్ అని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన మీడియా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చెయ్యడం, అమరజీవి జలదార ద్వారా వేల గ్రామాలకు నిరీవ్వడం, మెగా డి ఎస్ స్సి ద్వారా 16000 పై చిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలు యివ్వడం గొడ్డలి పార్టీ నాయకులకే కాదు పార్టీ అధ్యక్షుడికి సైతం నిద్ర పట్టని పరిస్థితి నెలకొందని, పుండుకు పుల్ల మొగుడిలా బాబాయ్ గొడ్డలి పోటు హత్య విషయంలో, నకిలీ మధ్యం విషయంలో ఈడీ అధికారులు దిగడంతో, పాదాల



యాత్ర చేస్తానన్నా పరదాల రెడ్డి ని పట్టుకుపోయి ఏ అండమాన్ జైల్లో వేస్తారో అర్ధం కాక గజ్జల బ్యాచ్ కూ గజ్జలు వణుకుతున్నాయి అని పిన్నెంటి రత్తయ్య అన్నారు. పాపం ఈ సారి 11 రెడ్డి కోసం పాదయాత్ర చేయడానికి చెల్లెలు కూడా లేదని, 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాత గొడ్డలి పార్టీ కాల గర్భంలో కలిసిపోవడం ఖాయమని పిన్నెంటి రత్తయ్య అన్నారు.......

# ఎగువశోభ పంచాయతీ రైతులకు రాజ్మా విత్తనాల పంపిణీ.

రైతులకు రాజ్మా సాగుపై అవగాహన కల్పించిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి.

**అనంతగిరి,సెప్టెంబర్ 8 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ పరిధిలోని రైతులకు రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.రైతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి సూచించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ..గిరిజన ప్రాంతాల్లో రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను కూడా సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న విత్తనాలు,సాంకేతిక సలహాలు,వ్యవసాయ సంబంధిత పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు అవసరమైన సమయంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సాగులో తగిన సూచనలు,సలహాలు అందించాలని ఆయన అన్నారు.రాజ్మా పంటకు సంబంధించి విత్తనాల ఎంపిక,విత్తే విధానం,పంట సంరక్షణ,ఎరువుల వినియోగం,తెగుళ్ల నివారణ వంటి అంశాలపై రైతులు



వ్యవసాయ శాఖ సిబ్బంది సూచనలను పాటించాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ తెలిపారు.పంట సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని చెప్పారు.గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని జనసేన నాయకులు పేర్కొన్నారు.రైతుల సమస్యలను తెలుసుకుని,వారికి అవసరమైన సహకారం అందించేందుకు జనసేన పార్టీ తరఫున కూడా ఎల్లప్పుడూ ముందుంటామని చిట్టం మురళి తెలిపారు.రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం ద్వారా సాగు ప్రారంభ దశలో వారికి కొంత తోడ్పాటు అందుతుందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే ఎగువశోభ పంచాయతీలో రైతులకు ఎదురవుతున్న వ్యవసాయ సమస్యలు,సాగునీరు,పంటలకు మార్కెట్,రవాణా తదితర అంశాలపై కూడా చర్చించారు.రైతులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన స్థాయిలో సహకారం అందించేందుకు ప్రయత్నిస్తామని జనసేన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు మధు,పంచాయతీ నాయకులు రామారావు,బొంజోబాబు,సన్యాసి రావు,గుమ్మడి రాము,ఏపీఎండీసీ ఉద్యోగి సుబ్బారావు,పొట్టంగి సన్యాసి రావుతో పాటు రైతులు మంగ్ల,హరి తదితరులు పాల్గొన్నారు.రైతులు రాజ్మా విత్తనాలు అందించిన వ్యవసాయ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మయ్య ఆశయాలను కొనసాగిద్దాం..ఆదివాసీ హక్కుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దాం

**చింతూరు సెప్టెంబర్ 8 మీ వార్త ప్రతినిధి :** ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ఆదివాసీ సమాజానికి మార్గదర్శిగా నిలిచిన ఉపాధ్యాయుడు తుష్టి లక్ష్మయ్య రెండవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులుగ్రామస్తులు కొమరం భీమ్ యూత్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.ఆదివాసీ హక్కులు చట్టాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు లక్ష్మయ్య చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.కొమరం భీమ్ యూత్ సభ్యులకు అనేక సూచనలు,సలహాలు అందిస్తూ ఆదివాసీ యువత తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని నిరంతరం ప్రోత్సహించారని పేర్కొన్నారు.ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటూ ఉద్యమ బాటలో యువతను నడిపించిన ఆయన సేవలు చిరస్మరణీయమని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు.ఆయన చూపిన మార్గం ఆదివాసీ యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.తుష్టి లక్ష్మయ్య ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొమరం భీమ్ యూత్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ "జోహార్ అమరహే"అంటూ నివాళులర్పించారు.



# కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమాన్ని ప్రజలకు ఇంటింటి ప్రచారం

కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** బందరు మండలం కొత్తపూడి, పొట్లపాలెం, పోతేపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం,బందరు మండలంలోని కొత్తపూడి, పొట్లపాలెం, పోతేపల్లి గ్రామాల్లో 17, 18, 27వ బూత్‌ల పరిధిలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమం--ప్రతి ప్రాంతానికి అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.అలాగే బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి తలారి సోమశేఖర్, కాటం మధు, కాగిత సుబ్రహ్మణ్యం, కాగిత శేషు, పరికాయల శివాజీ, కమ్మిల మధు, పామర్తి చిన్ని, కాగిత శ్రీరామ్, పరికాయల శేఖర్, కొక్కు అంజనేయులు, పామర్తి వీరబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొర్ర గుహల సాక్షిగా..సేవా పథంలో 'మాతృభూమి'!





**అనంతగిరి,సెప్టెంబర్ 8 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బొర్ర గుహల సమీపంలోని బొర్ర ట్రైబల్ టాక్సీ యూనియన్ కార్యాలయంలో మాతృభూమి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్,ఎన్విఎన్ రక్తదాన శిబిరం అత్యంత విజయవంతంగా జరిగాయి.సంస్థ కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు,ప్రధాన కార్యదర్శి కరకవలస నగేష్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరంలో విజయనగరం శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి,ఎస్.కోట సంజీవని ఆసుపత్రి మరియు ఎన్విఎన్ రక్తదాన శిబిరం బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.ఈ క్యాంప్‌లో బొర్ర పర్యాటకులు,ఆటో యూనియన్ సభ్యులు,కోనాపురం,బొర్ర పంచాయతీల పరిధిలోని గిరిజన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా అద్దాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అలాగే,సుమారు 20 మంది యువకులు ఈ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.కార్యక్రమంలో ఆప్తమాలజిస్టులు పూజిత, భవాని,కోఆర్డినేటర్ నాగరాజు,డాక్టర్ అనూష ( జనరల్ మెడిసిన్),మాళవిక,ఉదయ్,సంస్థ ప్రతినిధులు రమేష్,సలీం,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కొనియాడదగిన సామాజిక సేవలు.**

కేవలం వైద్యానికే పరిమితం కాకుండా,గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత పెంపునకు పేద విద్యార్థులకు ఉచిత విద్యా సామాగ్రి అందించడం, అలాగే ఆదరణ కరువైన వృద్ధులకు నిత్యావసరాలు అందిస్తూ 'మాతృభూమి సేవా సంస్థ' అండగా నిలుస్తోంది.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య,వైద్య రక్షణే ధ్యేయంగా సంస్థ చేస్తున్న ఈ మానవతా సేవలను స్థానిక గిరిజనులు,పెద్దలు వేనోళ్ల కొనియాడుతున్నారు.

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ ఆర్డర్స్ ఏమైనట్టు.

లిస్టు పెట్టి వారం..ఆర్డర్లు మాత్రం జారీ కావట్లేదు - అనుమానాల్లో అభ్యర్థులు.



**అనంతగిరి,సెప్టెంబర్ 8 ( మీ వార్త )** అనంతగిరి మండలంలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ వాలంటీర్ పోస్టుల భర్తీ వ్యవహారం అనుమానాలకు తావిస్తోంది.మండలంలో 21 పోస్టులకు గాను గత నెలలో అప్లికేషన్లు స్వీకరించి,వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులైన వారి జాబితాను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో అంటించారు.లిస్టు పెట్టి వారం రోజులు దాటినా ఇప్పటి వరకు నియామక ఆర్డర్లు జారీ చేయలేదు.ప్రభుత్వ జీవో ప్రకారం ఈ నెల 1వ తేదీ నుంచే విధుల్లోకి వెళ్లాల్సి ఉండగా,జిల్లా అధికారులు ఎలాంటి ప్రకటన చేయకుండా జాప్యం చేయడంపై అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయంగా మార్పులు చేర్పులు జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అర్హులైన వారిని వెంటనే విధులకు పంపించకపోతే మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అభ్యర్థులు హెచ్చరిస్తున్నారు.

# రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కారుమంచి కి ఘన సత్కారం




**మచిలీపట్నం సెప్టెంబర్ 8(మీ వార్త ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా నియమించిన కారుమంచి కామేశ్వరరావు గారి తమ్ముడు అయిన బలరాంపేట 42వ వార్డు కౌన్సిలర్ అయిన చిల్లి చక్రపాణి వాళ్ళ స్వగృహానికి ఆహ్వానించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి. పెడన ఇన్చార్జి ఉప్పల రాము కి. జిల్లా అధ్యక్షులు పేర్నే నాని కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకోవడం జరిగింది.....

## పెన్షన్లు కోసం ధరఖాస్తులు చేస్తోన్న పేదల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తోన్న కూటమి నాయకులు,,

సిపిఐ మండల కార్యదర్శి అర్జునరావు,,




**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,** సెప్టెంబరు 8 : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కోసం ధరఖాస్తు చేసుకునే వారి నుంచి కూటమి పార్టీల నాయకులు డబ్బులు వసూళ్లు చేస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు ఆరోపించారు. అధికారులు సోమవారం నుంచి గ్రామ సచివాలయాల్లో పింఛన్ల ధరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు ఇప్పిస్తామని చెప్పి కొంతమంది కూటమి పార్టీల నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందని ఆరోపించారు. డబ్బులు ఇచ్చిన వారి ధరఖాస్తులను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మిగిలిన వారికి సర్వర్ పనిచేయడం లేదంటూ వెనక్కి పంపుతున్నారని పేర్కొన్నారు. ధరఖాస్తుదారులకు అవసరమైన ధ్రువపత్రాలను సకాలంలో అందించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పది రోజులపాటు పింఛన్ దరఖాస్తులు నమోదుకు సర్వర్లు నిరంతరాయంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అర్జునరావు కోరారు.

## రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి




భీమవరం: సెప్టెంబర్ 8: మీ వార్త ప్రతినిధి: జిల్లాలో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన రీ సర్వే రెవెన్యూ వర్క్‌షాప్‌లో ఆమె మాట్లాడుతూ భూ కొలతలు, సరిహద్దులు, యజమానుల వివరాలు, రికార్డుల పరిశీలనలో ఖచ్చితత్వం పాటించాలన్నారు. ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను అధికారులు స్వయంగా పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్ఓ, ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, సర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిపోర్టర్ల అరెస్టుకు నిరసనగా భీమవరం లో జర్నలిస్టుల ధర్నా



**భీమవరం: సెప్టెంబర్ 8: మీ వార్త ప్రతినిధి:** నంద్యాలలో ఐన్యూస్ జర్నలిస్టుల అర్ధరాత్రి అరెస్టులను ఖండిస్తూ భీమవరంలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ప్రకాశం చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం ధర్నా చేశారు. నంద్యాల జిల్లాలో ఐన్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సురేష్‌కుమార్, స్థానిక రిపోర్టర్ నాగచంద్రుడిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. పత్రికా స్వేచ్ఛను, రాజ్యాంగబద్ధమైన జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం, హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇటీవల ఐన్యూస్ ప్రసారం చేసిన 'లోగుట్టు' కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఫరూఖ్ కుమారుల అక్రమాలు, అధికార దుర్వినియోగం, ప్రైవేట్ పంచాయితీలకు సంబంధించిన కథనం ప్రసారమైందని జర్నలిస్టులు తెలిపారు. కథనాన్ని సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని బెదిరింపులు వచ్చిన 24 గంటల్లోనే రిపోర్టర్లను అర్ధరాత్రి అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాలకు చెందిన జర్నలిస్టులు, పాత్రికేయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలి: మేజిస్ట్రేట్ జ్యోతి




భీమవరం: సెప్టెంబర్ 8: మీ వార్త ప్రతినిధి: విద్య కేవలం ఉద్యోగం, జీతం కోసం కాకుండా జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు నేర్చుకోవాలని భీమవరం రెండో అదనపు న్యాయస్థాన మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, అబ్దుల్ కలాం జీవితాలను ఆదర్శంగా తీసుకుని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పెదపేటలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మున్సిపల్ ప్రాథమిక మోడల్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మేజిస్ట్రేట్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, ఒక ఆడపిల్ల చదువుకుంటే కుటుంబం మొత్తం విద్యావంతంగా మారుతుందని పేర్కొన్నారు. చదువు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్, మండల విద్యాశాఖాధికారి ఎన్. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వై.కె. దుర్గారావు, మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసుపాదం, ప్యానల్ న్యాయవాది కె. వెంకటరమణ, న్యాయవాది కె. సుబ్బరాజు, సీఐ ఎ. రమేష్, పారా లీగల్ వాలంటీర్ వి. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

రూ 20 కోట్లతో గ్రామాల్లో రోడ్లు అభివృద్ధి చేశాం

రానున్న రోజుల్లో రూ 100 కోట్లతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తాం

కొణితవాడ గ్రామంలో రూ కోటి 8 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం: సెప్టెంబర్ 8: మీ వార్త:** భీమవరం మండలం కొణితవాడ శివారు గ్రామాలను కూడా సుందరీకరణ చేసి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం కొణితవాడ గ్రామంలో సుమారు రూ కోటి 8 లక్షల లతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పాఠశాలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సుమారు రూ 20 కోట్లతో భీమవరం నియోజక వర్గంలోని గ్రామాలకు రోడ్లు వేయడం జరిగిందని, మరో రూ 100 కోట్లతో మరెంతో అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని, అన్ని గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రెయిన్లు వేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్

నరసాపురం :







**సెప్టెంబరు 8మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నరసాపురం పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు మౌలిక వసతుల పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 2వ వార్డు చలవపేటలో రూ.6.50 లక్షలతో సీసీ రోడ్డు, కల్వర్టు, 5వ వార్డు రైతుబజార్‌లో రూ.5 లక్షలతో సీసీ డ్రైన్, 7వ వార్డు 30 వార్డులో గంటావారి వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో మిగిలిన అవసరాలను కూడా దశలవారీగా పరిష్కరిస్తూ నరసాపురం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్




**నర్సాపురం : సెప్టెంబర్ 8 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నరసాపురం పట్టణంలోని 10 నుండి 17వ వార్డుల పరిధిలోని 5, 6, 7, 8, 10 సచివాలయాలను ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రోజువారీ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ముఖ్యంగా సామాజిక పింఛన్ల ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి..అలాగే కొత్తగా పింఛన్‌కు అర్హులైన వారి దరఖాస్తుల ప్రక్రియకు ఈ నెల 16వ తేదీతో గడువు ముగియనున్నందున, అర్హులైన వారు గడువులోగా దరఖాస్తు చేసుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ప్రతి దరఖాస్తును సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే లేదా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని సచివాలయ సిబ్బందికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఇద్దరికి రూ 6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు







**భీమవరం ; సెప్టెంబర్ 8 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని, ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇద్దరికి ఎల్ వోసి కింద రూ 6 లక్షలు మంజూరు అయ్యాయి. పార్టీ మండల అధ్యక్షుడు మోకా శ్రీనివాస్ పర్యవేక్షణలో కొత్తపూసల మర్రు గ్రామానికి చెందిన బొమ్మిడి మరియమ్మ రూ 3 లక్షలు, గుట్లపాటు (పాత పుసలమర్రు) గ్రామానికి చెందిన తిరుమాని ఏడుకొండలు రూ 3 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరిగిందని ఎమ్మెల్యే అంజిబాబు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అభయ హస్తంలా పని చేస్తుందన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు..

## రైతుల చేతికి రాజముద్ర పాసు పుస్తకాలు.

ఖచ్చితమైన కొలతలతో కొత్త పుస్తకాల పంపిణీ - హర్షంలో అన్నదాతలు.



**అనంతగిరి,సెప్టెంబర్ 8 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.కొత్తూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం,తీగలమామిడి గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో,ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్త పాసు పుస్తకాలను తహసీల్దార్ వీరభద్రాచారి,ఎంపీపీ తడాబారికి మేత్తుల,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర,ప్రజా ప్రతినిధులు లబ్దిదారులకు అందజేశారు.రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో,క్యూఆర్ కోడ్,భూమి మ్యాప్ తో కూడిన రాజముద్ర పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాలి నరేంద్ర మాట్లాడుతూ..రైతుల భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించి అధికారిక పత్రాలను అందిస్తోందన్నారు.ఈ పుస్తకాల వల్ల బ్యాంకు రుణాలు పొందడంలో,భూ వివాదాల పరిష్కారంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.పాసు పుస్తకంలోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి భూ వివరాలు,ఖచ్చితమైన మ్యాప్ తెలుసుకోవచ్చన్నారు.రాజముద్ర పాసు పుస్తకాలు చేతికి రావడంతో లక్ష్మీపురం,తీగలమామిడి గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రశాంతి, టీడీపీ నాయకులు దుడ్డు ఈశ్వరమ్మ,భీమవరపు గంగులు,నాగేశ్వరరావు,గుజ్జెల రామ్ నాయుడు, రెవెన్యూ,సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ ఫీవర్ సర్వే



**మచిలీపట్నం సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** ఈ రోజు యు పి హెచ్ సి వరేగూడెం పరిధిలోని 35వ సచివాలయం నందు డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించడం జరిగింది. నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలను ప్రజలకు వివరించడం జరిగింది. జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించడం జరిగింది. "పరిశుభ్రమైన పరిసరాలు -- ఆరోగ్యకరమైన జీవనం"

## అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఆశ డే సమావేశం

డి.ఎమ్.ఓ జ్ఞాన శ్రీ



**పెడన,సెప్టెంబర్ 8(మీ వార్త ప్రతినిధి)** అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఆశ డే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డి.ఎమ్.ఓ జ్ఞాన శ్రీ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళి,మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు. యూ పి హెచ్ సిలో ల్యాబ్ తనిఖీ చేశారు.. ప్రతి ఒక్కరూ ఫీవర్ సర్వే తప్పనిసరిగా పాటించాలని సూచనలు ఇచ్చినారు

## రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

స్టాక్‌లో తేడాలుంటే కఠిన చర్యలు

పెడన తహసీల్దార్ హెచ్చరిక



**పెడన టౌన్ సెప్టెంబర్8(మీ వార్త ప్రతినిధి)** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా కార్డుదారులకు నిత్యావసర సరుకులను సక్రమంగా అందించడంలో రేషన్ డీలర్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పెడన తహసీల్దార్ హెచ్చరించారు. పెడన పట్టణంలోని పలు రేషన్ షాపులను ఆమె మంగళవారం స్థానిక పీడీఎస్ డీటీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపుల్లో సరుకుల నిల్వలు, పంపిణీ వివరాలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, కార్డుదారులకు అందుతున్న సరుకుల వివరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం రేషన్ షాపులను నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ప్రతి రేషన్ డీలర్ కార్డుదారులతో ఆప్యాయంగా, మర్యాదగా వ్యవహరించాలని తహసీల్దార్ సూచించారు. అర్హులైన కార్డుదారులకు ప్రభుత్వం నిర్దేశించిన నిత్యావసర సరుకులను నిర్ణీత సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలన్నారు. రేషన్ షాపులను ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో తప్పనిసరిగా తెరిచి ఉంచాలని స్పష్టం చేశారు. షాపుల్లోని వాస్తవ స్టాక్‌కు, రికార్డుల్లో నమోదైన స్టాక్‌కు తేడా ఉన్నట్లు గుర్తిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీలర్లకు సూచించారు.

# వేంసూరులో బీఆర్ఎస్ పోరుబాట.. కాంగ్రెస్ ప్రభుత్వంపై సండ్ర వెంకట వీరయ్య ఫైర్






**తల్లాడ మీ వార్త ప్రతినిధి.8.9.2026**
అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పై జరిగిన ప్రభుత్వ దాడిని ఖండిస్తూ నిరసనగా భారీ ర్యాలీ
వేంసూరు: అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పై జరిగిన ప్రభుత్వ దాడిని ఖండిస్తూ ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మర్లపాడు పార్టీ కార్యాలయం నుంచి వేంసూరు వరకు నల్ల జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చినట్లు కూడా వార్తలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అసెంబ్లీలో చర్చకు రాకుండా పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని
విమర్శించారు. బీఆర్ఎస్‌కు తెలంగాణ శాసనసభ, స్పీకర్ పదవి పట్ల పూర్తి గౌరవం ఉందని, స్పీకర్‌ను లేదా శాసనసభను అవమానించడం తమ పార్టీ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలకు ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కు ఉందని సండ్ర అన్నారు. పార్లమెంట్‌లో నల్ల దుస్తులతో కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపిన సందర్భాలను ప్రస్తావిస్తూ.. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు నల్ల దుస్తులతో నిరసన తెలిపితే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో బీఆర్ఎస్ నేతలు, మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారన్నది బీఆర్ఎస్ ఆరోపణ కాగా, ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని సండ్ర డిమాండ్ చేశారు.వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని సండ్ర విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటర్లు, కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌లో తులం బంగారం, పేదలకు ఇళ్లు వంటి హామీలను నెరవేర్చాలని కోరారు. రైతు భరోసా, రైతు బీమా, యూరియా సమస్యలపై కూడా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, దళితులు సహా అన్ని వర్గాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ప్రజా సమస్యలు, హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం ఇక్కడితో ముగియదని.. మరింత ఉధృతం చేస్తామని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా నిరసనకు తరలివచ్చిన మహిళలు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రజా సమస్యలకు సంబంధించిన పలు వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు.

## కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

### ముగ్గురు పెడ్లర్లు అరెస్టు

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్విస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

## అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామిలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామిని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

## కంటోన్మెంట్ సమస్యలపై బిఆర్ఎస్ వినతి పత్రం

**సికింద్రాబాద్..** వెయ్యి రోజులు కాంగ్రెస్ పాలన అభిమానం అయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పిలుపుమేరకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె కృషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ ప్రజావాణి కార్యక్రమం లేకపోవడంతో పాటు ఎన్నికలు కూడా జరిగే ఆరు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృషాంక్ అన్నారు. రహదారులు గుంతలుగా మారడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బి ఆర్ ఎస్ నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీ గణేష్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కెసిఆర్ కు రాజీనామాలు కొత్త కావని, వెయ్యి రోజుల రేవంత్ రెడ్డి పాలన విఫలం చెందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సూచించారు.

## తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు

### 9 మంది నిందితుల అరెస్ట్ - 1.3 కేజీల గంజాయి స్వాధీనం

**గుంటూరు** తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి

## నేలకొరిగిన భారీ వృక్షాలు - స్తంభించిన జనజీవనం:ఎమ్మెల్యే బొలిశెట్టి చొరవతో పునరుద్ధరణ



**పెంటపాడు, సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** మండలంలో సోమవారం సాయంత్రం వీచిన బలమైన గాలులు,కురిసిన భారీ వర్షానికి పెంటపాడు - రాచర్ల ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై మూడు భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది,విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.జనజీవనం స్తంభించిపోవడంతో విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి సమాచారం అందించారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వెంటనే స్పందించి, సంబంధిత ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకోవాలని ఆదేశించారు.
ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు, సిబ్బంది జెసిబిలతో అక్కడికి చేరుకుని నేలకొరిగిన చెట్లు, స్తంభాలను తొలగించి రహదారిని పునరుద్ధరించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.ఎమ్మెల్యే తక్షణ స్పందన పట్ల స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## పెంటపాడులో రామాలయ నిర్మాణానికి రూ. 40 లక్షలు మంజూరు

### ఎమ్మెల్యే బొలిశెట్టి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు





**పెంటపాడు సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు ఊర చెరువు వద్ద గల కాపుల రామాలయ నిర్మాణానికి తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ రూ. 40 లక్షలు మంజూరు చేసినట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు దారపురెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శాసనసభ్యులు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి రూ. 40 లక్షలు నిధులు కేటాయించారన్నారు. ఎమ్మెల్యే గ్రామానికి చేస్తున్న కృషికి, అందిస్తున్న సహకారానికి గ్రామస్తులుగా తామంతా ఆయనకు రుణపడి ఉంటామన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చామన సురేష్, కొత్తపల్లి శేషు, పాలూరి శేషగిరి, పిండి నాగరాజు, సేలం శెట్టి రామచంద్ర రావు, పంచకర్ల పూర్ణచంద్రరావు, నాగిరెడ్డి నాగేశ్వరరావు, గంట నాగవేణి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ రెడ్డి, కొనకళ్ళ హరినాథ్

## దివంగత పోలీసు కుటుంబాలకు పోలీసు శాఖ అండ



**భీమవరం: సెప్టెంబర్ 8: మీ వార్త ప్రతినిధి:** విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. గొల్లలకోడేరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల మృతిచెందిన ఇద్దరు పోలీసు సిబ్బంది కుటుంబాలకు సంక్షేమ నిధుల నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భీమవరం రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ జూలై 9న మృతిచెందిన పోలీసు సిబ్బంది ఎస్.వి.వి.ఎస్. కృష్ణారావు సతీమణి సుంకర సత్యదుర్గకు వితంతు సంక్షేమ నిధి నుంచి రూ.లక్ష చెక్కును అందించారు. అలాగే పెదవేగి శిక్షణ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ఆగస్టు 7న మృతిచెందిన సాయుధ రిజర్వు పోలీసు సిబ్బంది జి.విజయకృష్ణ సతీమణి జి.ఉషకు మృతుల సంక్షేమ నిధి నుంచి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపత్కాలంలో తక్షణ ఆర్థిక భరోసా కల్పించేందుకు సంక్షేమ నిధుల ద్వారా సహాయాన్ని త్వరితగతిన అందిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు రావాల్సిన పింఛను, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు, బకాయిలు, కారుణ్య నియామకాలకు సంబంధించిన ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.విశ్వనాథ్, పోలీసు సంఘం అధ్యక్షుడు సి.హెచ్.మోజేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి. పోతినేని సుదర్శన్.






**తల్లాడ మీ వార్త ప్రతినిధి.8.9.2026** నల్గొండలో జరుగు రైతు సంఘం జాతీయ మహాసభలు నవంబర్ 17 నుండి 19 వరకు జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినైన సుదర్శన్ పిలుపునిచ్చారు ఈరోజు తల్లాడ మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూలంగా చేస్తున్న జీవోలను ఆయన తీవ్రంగా ఖండించారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీవోల వల్ల ఎరువుల ఆన్లైన్ విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎరువులు ఆన్లైన్ విధానాన్ని వెంటనే తొలగించి రైతులకు సక్రమమైన పద్ధతుల్లో ఎరువుల్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండిపోతున్న గాని నీరు అందించకుండా ఈరోజు రేపు అని రైతులను దిక్కుతో పరిస్థితులలో ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు ముఖ్యంగా ఇప్పుడు పంటలకు నీరు అందిస్తే కానీ పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు కావున పంటలకు వెంటనే నీటిని అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ప్రదర్శనలో ముఖ్యంగా 36వ జాతీయ మహాసభల సందర్భంగా 36 మంది రైతులు పంచలతో ర్యాలీని నిర్వహించడం జరిగినది ఈ ర్యాలీలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు సేలం సత్యనారాయణ రెడ్డి సేలం పకీరమ్మ అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణ కృష్ణయ్య పులి కృష్ణయ్య మన్నేపల్లి రామారావు సత్తెనపల్లి నరేష్ తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సినీ దర్శకుడు త్రివిక్రమ్



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 8:(మీ వార్త ప్రతినిధి)**
ఈ రోజు మంగళవారం కావున ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధము ఈ రోజు మంగళవారం సందర్భముగా చుట్టు ప్రక్కల గ్రామముల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకునినారు. ఈ రోజు మద్యాహ్నం గం.03.00 ల వరకు శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణా 2,73,457/-లు సమకూరినది. శ్రీ స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసిన సుమారు 1950 మందికి అన్నప్రసాద వితరణ జరుపబడినది. శ్రీ స్వామి వారి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్ధం సుమారు రూ.25,00,000/-ల వ్యయం తో నిర్మించనున్న మరుగు దొడ్లకు ఈ రోజు ఉదయం గం.10.00 లకు ముహూర్తం చేసియున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లు శ్రీమతి ఓబిలినేని సూర్యభవాని, శ్రీ ధూళిపాళ సూర్య చంద్ర ప్రభాకరరావు, శ్రీ దూనబోయిన నారాయణమూర్తి శ్రీమతి జగన్నాధం వెంకటమ్మ వార్లు పాల్గొనినారు శ్రీ స్వామి వారి దేవస్థానకు ప్రముఖ డైరక్టరు శ్రీ త్రివిక్రమ్ శ్రీనివాస్ గారు విచ్చేసి స్వామి వారిని దర్శించుకునినారు. అనంతరం వీరికి ఆలయ ముఖ మండపం నందు వేద ఆశీర్వచనశీ గావించి తీర్ధప్రసాదంలు చిత్రపటమును బహుకరించారని ఆలయ ధర్మకర్తల మండలి అద్యక్షులు శ్రీ రాజాన సత్యనారాయణ మరియు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలియజేసినారు.

# దైవభక్తితో పాటు దేశభక్తి, సామాజిక సమరసతకు ప్రాధాన్యం

## కోసూరు దళితవాడ రామాలయంలో రుద్రార్చన--సిందూరార్చన



**మొవ్వ మండలం, కోసూరు: సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)**
విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో మొవ్వ మండలం కోసూరు గ్రామంలోని దళితవాడ రామాలయంలో సెప్టెంబర్ 8, 2026 రాత్రి 7 గంటలకు రుద్రార్చన--సిందూరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 35 మంది మహిళా భక్తులు ఉత్సాహంగా పాల్గొని సామూహికంగా పూజలు నిర్వహించారు.

**సామాజిక సమరసతే కార్యక్రమానికి ప్రధాన సందేశం**

ఈ కార్యక్రమం కేవలం పూజా కార్యక్రమంగా కాకుండా హిందూ సమాజంలో సామాజిక సమరసత, ఆత్మీయత మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ప్రయత్నంగా నిర్వహించబడింది. సమాజంలోని ప్రతి వర్గం ఒకరినొకరు గౌరవిస్తూ, ఆత్మీయతతో కలిసి జీవించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.
సామాజిక సమరసత అంటే ప్రతి మనిషిని గౌరవంతో, ఆత్మీయతతో చూడడం. సమాజంలో ఏర్పడిన సామాజిక దూరాలు, అపోహలు, అనుమానాలు మరియు విభేదాలను తగ్గించి, "మనమంతా ఒకే సమాజానికి చెందినవారము" అనే సోదరభావాన్ని బలోపేతం చేయడం అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

**దేవాలయం --- సామాజిక ఐక్యతకు కేంద్రం**

దేవాలయం కేవలం పూజలు నిర్వహించే ప్రదేశంగా కాకుండా సమాజాన్ని కలిపే ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు సామాజిక కేంద్రంగా ఉండాలని నిర్వాహకులు అన్నారు. ఒకే దేవాలయంలో కలిసి పూజించడం, భజనలు చేయడం, ప్రసాదం స్వీకరించడం, ఆధ్యాత్మిక విషయాలపై చర్చించడం వంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఉన్న దూరాలను తగ్గించి పరస్పర విశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.
పత్యేకంగా గ్రామాల్లోని దళితవాడల దేవాలయాలను సందర్శించడం, అక్కడి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గంతో ఆత్మీయ సంబంధాలను బలోపేతం చేయడమే సామాజిక సమరసతకు ఆచరణాత్మక రూపం అని పేర్కొన్నారు.

**మాటల్లో కాదు --- ఆచరణలో సమరసత**

సామాజిక సమరసత గురించి కేవలం ప్రసంగాలు చేయడం కాకుండా, ప్రజల మధ్యకు వెళ్లి, వారి ఇళ్లకు వెళ్లి, వారి దేవాలయాలకు వెళ్లి, వారితో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మీయతను పెంచడం అవసరం అని నిర్వాహకులు తెలిపారు.
దళితవాడల్లోని దేవాలయాల్లో నిత్య పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన సహకారం అందించడం, స్థానిక భక్తులను కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, గ్రామస్థాయిలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం ద్వారా సమాజాన్ని మరింత దగ్గర చేయవచ్చని అన్నారు.
ఒకరి దేవాలయానికి మరొకరు వెళ్లడం, కలిసి పూజించడం, కలిసి ప్రసాదం స్వీకరించడం --- ఇవి చిన్న చర్యలుగా కనిపించినప్పటికీ, సామాజిక ఐక్యతకు ఇవే బలమైన పునాదులు అని నిర్వాహకులు వివరించారు.

**మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణ**

ఈ కార్యక్రమంలో 35 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను అందించే కీలక శక్తి అని నిర్వాహకులు పేర్కొన్నారు.
మహిళల భాగస్వామ్యంతో నిర్వహించే సామూహిక పూజలు కుటుంబాలను, గ్రామాలను మరియు సమాజాన్ని ఆధ్యాత్మికంగా అనుసంధానించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు.

**దైవభక్తితో పాటు దేశభక్తి**

ఈ కార్యక్రమానికి మరో ప్రత్యేకతగా భక్తులు వందేమాతరం సంపూర్ణ గీతాన్ని సామూహికంగా ఆలపించి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. దేవుడిపై భక్తి కలిగి ఉండటంతో పాటు, దేశం పట్ల బాధ్యత మరియు గౌరవం కలిగి ఉండటం ప్రతి పౌరుడి కర్తవ్యమని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "దైవభక్తి మనలో ధర్మాన్ని పెంచితే, దేశభక్తి మనలో బాధ్యతను పెంచుతుంది" అని పేర్కొన్నారు. దేశం పట్ల ప్రేమ, సమాజం పట్ల బాధ్యత, తోటి మనుషుల పట్ల ఆత్మీయత --- ఇవన్నీ భారతీయ జీవన విధానంలో పరస్పరం అనుసంధానమైన విలువలని వివరించారు.
"దేవాలయంలో దైవభక్తి -- సమాజంలో సమరసత -- దేశం పట్ల దేశభక్తి" అనే మూడు విలువలను ప్రజల్లో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

**ఆధ్యాత్మికతతో సమాజ నిర్మాణం**

ఆధ్యాత్మిక కార్యక్రమాలు కేవలం వ్యక్తిగత భక్తికి మాత్రమే పరిమితం కాకుండా సమాజ నిర్మాణానికి కూడా దోహదపడాలని నిర్వాహకులు అన్నారు. భక్తి ద్వారా వ్యక్తిలో మంచితనం, సేవాభావం, క్రమశిక్షణ మరియు పరస్పర గౌరవం పెంపొందితే, అదే విలువలు కుటుంబం నుంచి సమాజానికి, సమాజం నుంచి దేశానికి విస్తరిస్తాయని పేర్కొన్నారు.
అందువల్ల గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలను ధార్మిక, సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

**వి హెచ్ పి నాయకుల అభినందనలు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ మరియు జిల్లా ప్రభారి శ్రీ పి వి ఎస్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన నిర్వాహకులను వారు ప్రత్యేకంగా అభినందించారు.
దళితవాడ రామాలయంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించి, పెద్ద సంఖ్యలో మహిళలను భాగస్వామ్యం చేసిన నిర్వాహకుల కృషిని వారు ప్రశంసించారు.
ఇలాంటి కార్యక్రమాలు కృష్ణా జిల్లాలోని మరిన్ని గ్రామాలకు విస్తరించి, హిందూ సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఆత్మీయత, పరస్పర గౌరవం, సోదరభావం మరియు సామాజిక సమరసతను మరింత బలోపేతం చేయాలని వారు ఆకాంక్షించారు.
వి హెచ్ పి ఆధ్వర్యంలో దైవభక్తి, దేశభక్తి మరియు సామాజిక సమరసతను సమన్వయం చేస్తూ గ్రామస్థాయిలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. "భక్తిలో ఏకత్వం -- సమాజంలో సమరసత -- దేశం పట్ల భక్తి" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

## రైలు కోసం విద్యార్థులు ధర్నా...రాస్తారోకో



**ముమ్మిడివరం సెప్టెంబర్ 8 మీవార్త ప్రతినిధి** కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి రైలు కూత వినిపించాలని డిమాండ్ చేస్తూ కోనసీమ జేఏసీ ఆధ్వర్యంలో ముమ్మిడివరం లోని శ్రీకృష్ణదేవరాయ మహిళా జూనియర్,డాక్టర్ రావు బహదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళ డిగ్రీ కళాశాలల విద్యార్థులు మంగళవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నత్త నడకన సాగుతున్న రైల్వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కోనసీమకు రైలు రప్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జేఏసీ చైర్మన్ బండారు రామ్మోహన్ రావు, రాయుడు శ్రీరామచంద్ర మూర్తి,కళాశాల ప్రిన్సిపాల్ గంధం శ్రీరామమూర్తి, మరియు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి - కార్మికుల ధర్నా



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** ఆటో, మోటార్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మినీ ట్రక్కుల ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏపీ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ పిలుపు మేరకు హౌసింగ్ బోర్డు సెంటర్ నుండి గొల్లగూడెం, ఆర్టీసీ డిపో, చెక్ పోస్ట్ మీదుగా ర్యాలీగా వచ్చి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని రెండేళ్లైనా అమలు చేయలేదని,వాహనమిత్ర పథకాన్ని మినీ ట్రక్కులు, చిన్న రవాణా వాహన డ్రైవర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ - రవాణా, పోలీసు శాఖలు టార్గెట్ల కోసం అధిక చలానాలు విధిస్తూ వేధిస్తున్నాయని, ప్రమాద బీమా, వాహనమిత్ర అమలు చేయాలని కోరారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆటో, మోటార్ ట్రాన్స్ పోర్ట్ రంగాల కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై విచ్చలవిడిగా చలానాలు విధిస్తూ డ్రైవర్లను వేదిస్తుందన్నారు. సీనియర్ నేత కర్రి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కిరాయిలు లేక, డీజిల్ రేట్లతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీవో పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కొడమంచిలి చంద్రరావు, ఉప్పాటి నాగరాజు మద్దతు తెలిపారు. అనుబంధం యూనియన్ అధ్యక్షుడు సత్తిశెట్టి అప్పలరాజు, కార్యదర్శి సారిపల్లి అప్పన్న, నాయకులు వాసంశెట్టి సాయిబాబా, బుంగా రామ్మోహన్, నూజెళ్ల నాగేంద్రకుమార్, చిట్టాల శ్రీనివాసరావు, జామిశెట్టి వెంకటేశ్వరరావు, ఆకుల సాల్మన్ చక్రవర్తి, బనికేల శ్రీను, బడేటి సూర్యచంద్రరావు, గుండాబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెడన ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఏర్పాటు



**పెడన సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** పెడన నియోజకవర్గ పరిధిలో పెడన ప్రెస్ క్లబ్ -- ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, మీడియా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా ప్రెస్ క్లబ్ పనిచేయనుంది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షులుగా కొప్పినీడి కృష్ణ మూర్తి , ఉపాధ్యక్షులుగా గోపు హరీష్ ని నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ... పెడన నియోజకవర్గంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే వార్తలను ప్రజలకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన కమిటీకి పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పెడన ప్రెస్ క్లబ్ -- ఎలక్ట్రానిక్ మీడియా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## సమాజ నిర్మాణానికి పునాది ఉపాధ్యాయులే - ఎంఈవోలు ఎం. శ్రీనివాస్, డా. టి.వి. రామకృష్ణ

**పెంటపాడు, సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** సమాజ నిర్మాణానికి పునాదులు



వేసేది ఉపాధ్యాయులేనని పెంటపాడు ఎంఈవోలు ఎం. శ్రీనివాస్, డా. టి.వి. రామకృష్ణ పేర్కొన్నారు. పెంటపాడులోని ఎస్.టి.వి.ఎన్ హిందూ హైస్కూల్ లో మంగళవారం మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇలపర్తి రామారావుకు అభినందన సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. శ్రీదేవి అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ - పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నా కొంతమందిని మాత్రమే విద్యార్థులు గుర్తుపెట్టుకుంటారని, సమర్థవంతమైన బోధనతో రామారావు విద్యార్థుల మనసులో సుస్థిర స్థానం పొందారని అన్నారు. మరో ఎంఈవో డా. టి.వి. రామకృష్ణ మాట్లాడుతూ - రామారావు అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని అభినందించారు. గత వేసవిలో పలు గ్రామాలు పర్యటించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేశారని కొనియాడారు. పాఠశాల పునర్ వైభవానికి తమ సహకారం ఉంటుందని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యమని, చదువే తరగని ఆస్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుదుళ్ల నారాయణరావు, అక్కిరిపల్లి బుజ్జి, కమలాబాయి, టి. రవికుమార్, పి. కేశవ, నత్త విజయ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత డప్పు కళాకారులు, చర్మకారులకు ఆటంకంగా ప్రభుత్వ జీవో - దరఖాస్తు గడువు పెంచాలి

### డిడికేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కళింగ లక్ష్మణరావు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 8 (మీ వార్త ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జీవో దళిత డప్పు కళాకారులకు, చర్మకారులకు ఆటంకంగా మారిందని దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కళింగ లక్ష్మణ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా డప్పు కళాకారులు, చర్మకారులకు ఇస్తున్న పెన్షన్లకు సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లు దరఖాస్తులు స్వీకరించడానికి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. జీవోలోని నిబంధనల వల్ల, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గుర్తింపు కార్డు తప్పనిసరి అంటూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గత పదేళ్లుగా సోషల్ వెల్ఫేర్ శాఖ చర్మకారులు, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, గతంలో రిజిస్టర్డ్ సంఘాల గుర్తింపు ద్వారానే పెన్షన్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆన్లైన్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు, పత్రాల కొరతతో చాలా మంది దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని, అందువల్ల దరఖాస్తు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112